ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 6 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 276 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అంబరాన్నంటిన సిపిఐ శ్రేణుల సంబురాలు..



# నిరుద్యోగులకు శుభవార్త

## జాబ్ క్యాలెండర్‌పై సీఎం రేవంత్ కీలక ప్రకటన

**హైదరాబాద్, జనవరి 5 (అక్షరం న్యూస్)**
జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజాభవన్‌లో రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం కార్యక్రమం నిర్వహించారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. సివిల్స్ మెయిన్స్ ఉత్తీర్ణత సాధించిన 20 మందికి ఆర్థిక సాయం అందజేశారు. సివిల్స్ ఇంటర్వ్యూ కు ఎంపికైన ఒక్కొక్కరికి రూ.లక్ష ఆర్థిక సాయం చేశారు. సింగరేణి ఆధ్వర్యంలో సివిల్స్ అభ్యర్థులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసమే తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో నిరుద్యోగులు ఎంతో నష్టపోయారని .. అలాంటి పరిస్థితుల్లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు.
సివిల్స్‌లో తెలంగాణ రాష్ట్ర అభ్యర్థులు ఎక్కువ మంది రాణించాలని తమ ప్రభుత్వ



మిగతా 2లో..

## త్వరలో అన్ని రాజకీయ పదవులు భర్తీ


### పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 5 (అక్షరం న్యూస్)**
త్వరలో అన్ని రాజకీయ పదవులను భర్తీ చేస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేష్?కుమార్‌గౌడ అన్నారు. కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డిలు శనివారం మహేష్ కుమార్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్‌గౌడ్ తో కేఎల్ఆర్, దేప భాస్కర్‌రెడ్డిలు కాసేపు మాట్లాడారు. పార్టీ పదవులు, వచ్చే స్థానక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు, పార్టీ గెలిచే అంశాల పై చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తామని మహేష్ కుమార్‌గౌడ్ వారికి చెప్పారు.



# అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరఢా.

**హైదరాబాద్, జనవరి 5 (అక్షరం న్యూస్)**
మాదాపూరం లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు రంగం సిద్ధమైంది. అయ్యప్ప సొసైటీ లో నిబంధలకు విరుద్ధంగా నిర్మించిన ఐదంతస్తుల భవనాన్ని కూల్చివేసేందుకు హైడ్రా ) అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు హైడ్రా బృందాలు, పోలీసులు అక్రమ నిర్మాణం వద్దకు భారీగా చేరుకున్నారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అయ్యప్ప సొసైటీలో 684 గజాల స్థలంలో ఐదంతస్తుల భవనాన్ని అక్రమంగా నిర్మించారు. జీహెచ్ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులు పట్టించుకోకుండా సెల్లార్, గ్రౌండ్‌ఫ్లోర్‌తోపాటు





మిగతా 2లో..

## ఎక్కడా తగ్గని ప్రధాని మోదీ.

### అమెరికాకే అత్యంత ఖరీదైన బహుమతి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2023లో అమెరికాలో పర్యటించారు. ఈ సమయంలో ఆ దేశ ప్రథమ మహిళ జిల్ బిడెన్ కు అత్యంత ఖరీదైన బహుమతి అందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2023లో అమెరికాలో పర్యటించారు. వాషింగ్టన్ డీసీలోని వైట్ హౌస్ లో ఆయనకు అమెరికా అధ్యక్షుడు జో బిడెన్, ఆయన భార్య జిల్ బిడెన్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్ బిడెన్ కు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రూ.20 వేల డాలర్లు విలువ జేసే వజ్రాన్ని బహూకరించారు. జో బిడెన్ కు చేతితో తయారు చేసిన గంధపు చెక్క పెట్టెను అందించారు. దానిలో వెండి వినాయక విగ్రహం, మరికొన్ని వస్తువులు ఉన్నాయి. 2023లో జో బిడెన్ దంపతులకు లభించిన బహుమతుల వివరాలను యునైటెట్ స్టేట్స్ చీఫ్ ఆఫ్ ప్రొటోకాల్ కార్యాలయం ఇటీవల వెల్లడించింది. వాటిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అందించిన



మిగతా 2లో..

## రైతు భరోసా కోసం దరఖాస్తు..

### డిప్యూటీ సీఎం చెప్పింది ఇదే



2లో..

## గిరిజన, ఆదివాసీలు చైతన్యంకావాలి

### కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ

నాగార్జునసాగర్, జనవరి 5 గిరిజన, ఆదివాసీలు చైతన్యం కావాలని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీ విజయ విహార్ అతిథి గృహంలో ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో



## రెండు రోజుల ముందే సంక్రాంతి సెలవులు



**హైదరాబాద్, జనవరి 5 (అక్షరం న్యూస్)**
తెలంగాణలో సంక్రాంతి సెలవులకు సంబంధించి ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం జనవరి 13 నుంచి సెలవులు ఉండగా.. రెండు రోజుల ముందు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది.దీంతో పాఠశాలలకు జనవరి 11 నుంచి 17 వరకు, కాలేజీలకు జనవరి 11 నుంచి 16 వరకు సెలవులు ప్రకటించారు. ఇక జనవరి 18న పాఠశాలలు పునఃప్రారంభం కానుండగా%ౌ% జనవరి 17న కళాశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# నిరుద్యోగులకు శుభవార్త

ఉద్దేశమని చెప్పారు. బీహార్ నుంచి అత్యధికంగా సివిల్స్‌లో రాణిస్తున్నారని అన్నారు. అలాంటి ప్రత్యేక శ్రద్ధ తెలంగాణ రాష్ట్రంలో కూడా ఉండాలని, వారికి ఆర్థికంగా సహకారం అందించాలని రాజీవ్ సివిల్స్ అభయహస్తం ద్వారా రూ.లక్ష సాయం అందిస్తున్నామని ప్రకటించారు. ఇది ఆర్థిక సాయం కాదు%జౌ% ప్రభుత్వం వారికి అందిస్తున్న ప్రోత్సాహంగా భావించాలని అన్నారు. కష్టంతో కమిట్మెంట్ ఉంటేనే విజయం వరిస్తుందని చెప్పారు. ఇంటర్వ్యూకు వెళ్లే ప్రతీ ఒక్కరూ సివిల్స్‌లో సెలెక్ట్ అవ్వాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటి ఏడాదిలోనే 55143 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గుర్తుచేశారు. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు.

14 ఏళ్లుగా గ్రూప్ 1 పరీక్ష నిర్వహించలేని.. కానీ తాము అడ్డంకులను, కుట్రలను అధిగమించి 563 గ్రూప్ 1 ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించామని ఉద్ఘాటించారు. మార్చి 31 లోగా 563 గ్రూప్ 1 ఉద్యోగాల నియామకాలను పూర్తిచేయబోతున్నామని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం ఆలోచించేది యువత భవిష్యత్ కోసమే అని చెప్పారు. సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులను అన్నిరకాలుగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. దేశంలో అత్యధికంగా మన రాష్ట్రం నుంచి సివిల్స్‌లో ఎంపికవుతారని గర్వంగా చెప్పుకునే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదుగుతోందని అన్నారు. గ్లోబల్ సిటీ హైదరాబాద్‌లో అవకాశాలు ఎక్కువ అని చెప్పారు. తెలంగాణలో పెట్టుబడులకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. తెలంగాణకు అత్యధిక పెట్టుబడులు రావాలని చెప్పారు. ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. తమ ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్తుందని అన్నారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

సింగరేణి అనేది తెలంగాణకు తలమానికం: భట్టి విక్రమార్క

సింగరేణి అనేది తెలంగాణకు తలమానికమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిని ప్రపంచస్థాయి సంస్థగా మారుస్తామన్నారు. డబ్బు కారణంగా సివిల్స్ అభ్యర్థులు మధ్యలో ఆగిపోకూడదని చెప్పారు. అభ్యర్థులను ప్రోత్సహించడం ప్రభుత్వ బాధ్యత అని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

బీబీనగర్ సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను తనిఖీ చేసిన మల్లు భట్టి విక్రమార్క

యాదాద్రి : విద్యార్థుల భవిష్యత్తు తెలంగాణ భవిష్యత్తు అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బీబీనగర్ పట్టణంలోని మహాత్మ గాంధీ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... పిల్లలు మానసికంగా, శారీరకంగా ఎదగాలంటే పోషక విలువలతో ఉన్న ఆహారం అందించాలని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని 40 శాతం డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచామని గుర్తుచేశారు. పాలనలో భాగస్వామ్యమైన అందరూ నెలకోసారైనా హాస్టల్స్ సందర్శించాలని చెప్పారు. ఇక్కడ పిల్లలు సంతోషంగా ఉన్నారని తృప్తితో వెళ్తున్నానని మల్లు భట్టి విక్రమార్క అన్నార్ను.

# ఎక్కడా తగ్గని ప్రధాని మోదీ.

వజ్రం అత్యంత ఖరీదైనదని తెలిపింది.
ఈ వజ్రానికి అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. భూమి నుంచి తీసిన తరహాలోనే దీనికి గ్రీన్ డైమండ్ లక్షణాలు ఉంటాయి. ఎకో ఫ్రెండ్లీ, సౌర, పవన విద్యుత్తు ద్వారా ఆ వజ్రాన్ని తయారు చేశారు. కాగితపు గుజ్జుతో తయారు చేసిన చిన్న పెట్టెలో దాన్ని ఉంచి జిల్ బెడెన్ కు నరేంద్ర మోదీ అందించారు. 75 ఏళ్ల దేశ స్వాతంత్ర్యం, స్థిరమైన అంతర్జాతీయ సంబంధాలను సూచించే ఒక గొప్ప వెలుగుకు ప్రతిరూపమే ఆ వజ్రమని వ్యాఖ్యానించారు. వివిధ దేశాల అధ్యక్షులు కూడా అమెరికా అధ్యక్షుడికి అనేక ఖరీదైన బహుమతులు అందించారు. వాటిలో ఇటీవల అభిశంసనకు గురైన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యెల్ 7,100 డాలర్ల స్మారక ఫొటో ఆల్బమ్, మంగోలియన్ ప్రధాన మంత్రి 3,495 డాలర్ల మంగోలియన్ యోధుల విగ్రహం, బ్రూనై సుల్తాన్ 3300 డాలర్ల వెండి గిన్నె, ఇజ్రాయెల్ అధ్యక్షుడు 3,160 డాలర్ల స్టెర్లింగ్ సిల్వర్ ట్రే, ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్యాదిమర్ జెలెన్స్కీ 2,400 డాలర్ల కోల్లెజ్ తదితర వాటిని అందజేశారు.
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అందించిన వజ్రాన్ని జిల్ బెడెన్ వ్యక్తిగతంగా వాడుకోలేరు. అక్కడి చట్టం ప్రకారం.. బైడెన్ పదవీ విరమణ అనంతరం మార్కెట్ విలువ ప్రకారం ఆ వజ్రాన్ని కొనుగోలు చేసుకునే అవకాశం మాత్రమే ఆమెకు ఉంటుంది. కానీ ఇలా అధిక ధర ఉన్న వస్తువులను కొనే సందర్భాలు చాలా అరుదుగా ఉంటాయి. ఏది ఏమైనా 2023లో అమెరికా అధ్యక్షుడు పొందిన ఖరీదైన బహుమతి మనదే కావడం విశేషం.

# రైతు భరోసా కోసం దరఖాస్తు..

**వరంగల్, జనవరి 05:**
ఎన్ని ఇబ్బందులున్నా.. రైతులకు తాము రుణ మాఫీ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రూ. లక్ష రుణ మాఫీ చేయ లేని వాళ్లు కూడా మాట్లాడుతున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై ఆయన మండిపడ్డారు. ఆదివారం వరంగల్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి బీఆర్ఎస్ నేతలు ఓర్వ లేక పోతున్నారన్నారని మండిపడ్డారు.

ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గానికి 3,500 ఇళ్లకు తగ్గకుండా ఇస్తామని ఆయన ప్రకటించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12 వేల ఇస్తామన్నారు. బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా తమ పథకాలు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఆపబోమని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ గత 10 ఏళ్లలో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.

ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే రూ. లక్ష రుణమాఫీ సైతం చేయ లేక పోయారని మండిపడ్డారు. బీఆర్ఎస్ రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి కూడా రుణమాఫీ చెయ్య లేక చేతులు ఎత్తేసిందని ఎద్దేవా చేశారు. తాము ఇచ్చిన హామీలను నిబద్ధతతో కచ్చితంగా అమలు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రూ. 2 లక్షల లోపు ఉన్న రైతులకు రుణ మాఫీ కాకపోతే తప్పకుండా చేస్తామని చెప్పారు.

కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు, కేటీఆర్‌లు అడ్డగోలుగా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిద్దరి మాటలు చూస్తుంటే.. కడుపు తరుక్కుపోతుందని వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 56 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇక రైతులకు బోనస్ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. కానీ ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీ.. తన సోషల్ మీడియాతోపాటు తన పత్రికలో విషప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు.

ప్రతి ఎకరాకు ఎలాంటి షరతులు లేకుండా తమ ప్రభుత్వం రైతు భరోసా ఇస్తుందని ప్రకటించారు. ఈ ఏడాది జనవరి 26వ తేదీన నుంచి రైతు భరోసా పంపిణీ చేస్తామన్నారు. ఎవరు అడ్డు పడిన.. ఎన్ని కుట్రల చేసిన రైతు భరోసా పథకాన్ని మాత్రం అమలు చేసి తీరుతామని చెప్పారు. రైతుల పక్షానే తమ ప్రభుత్వం నిలబడుతోందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కార్యకర్తలకు ఈ సందర్భంగా భట్టి విక్రమార్క్ పిలుపు నిచ్చారు.

## రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలు
# స్పష్టత లేదు

**, హైదరాబాద్, జనవరి 5**
రేవంత్ ప్రభుత్వం ప్రజాఆకాంక్షలకు వ్యతిరేకంగా పని చేస్తోందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. శనివారం కేబినెట్ తీసుకున్న నిర్ణయాలు నిరాశపరిచాయని అన్నారు. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు కేబినెట్ నిర్ణయాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలు స్పష్టత లేదని మండిపడ్డారు. పెన్షన్ పెంపు, ఆరు గ్యారంటీలను పట్టించుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఇవాళ (ఆదివారం) హైదరాబాద్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ అవినీతి చర్యలపై దాటవేత ధోరణిని రేవంత్ ప్రభుత్వం అవలంభిస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌ది దూప్ ఫైట్ అని సెటైర్లు గుప్పించారు. తాను లేవనెత్తిన పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించకపోవడం ప్రభుత్వం తప్పు చేసిందనే దానికి నిదర్శనమని ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు.

హెటిరో స్కాంలో కోట్లాది రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. సివిల్ సప్లై అక్రమాలపై ఆధారాలు బయట పెట్టినా రేవంత్ ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ తప్పు ఒప్పుకుంటున్నారా అని నిలదీశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కంపెనీ వ్యవహారంలో ఇప్పటికైనా కళ్లు తెరవాలని అన్నారు. సీఎం రేవంత్ నియోజకవర్గం కొడంగల్ లిఫ్ట్ టెండర్లు గోల్‌మాల్ సంగతేంటని ప్రశ్నించారు. ఈ అన్ని అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం.. పోరాడుతాం ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఏలేటి మహేశ్వర్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.

ఆ ఫ్లైఓవర్‌కు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ పేరు పెట్టాలి: రాజాసింగ్

ఆరంఘర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జూ పార్క్ నుంచి ఆరాంఘర్ చౌరస్తా వరకు కొత్తగా కట్టిన ఫ్లై ఓవర్ ప్రారంభం కార్యక్రమం రేపు ఉందని చెప్పారు. మొత్తం ఫ్లై ఓవర్ పైన ఎంఐఎం జెండాలు, బ్యానర్లు పెట్టారని మండిపడ్డారు. ఈ ఫ్లైఓవర్ రూ.800 కోట్లతో కట్టారని అన్నారు. ఈ ఫ్లై ఓవర్‌కు ఎంఐఎం సపరేట్ ఫండ్ ఏమైనా ఇచ్చిందా? అని నిలదీశారు. అన్ని బ్యానర్లు, పోస్టర్లు తొలగించాలని తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రిక్వెస్ట్ చేస్తున్నానని అన్నారు. ఓవైసీ పేరుపైన ఈ ఫ్లైఓవర్ పెడతారంట అని ఆరోపించారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ పేరును ఈ ఫ్లై ఓవర్‌కు పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డిని రాజాసింగ్ కోరారు.

# గ్రామస్తుల దాడి.. బీట్ ఆఫీసర్‌కు గాయాలు..

ఆదిలాబాద్ జిల్లా: ఇచ్చోడలోని కేశవపట్టణం లో ఉద్రిక్తత చోటు చేసుకుంది. అటవీ అధికారుల )పై గ్రామస్తులు దాడి చేశారు. అక్రమ నిలువలు ఉన్నాయన్న సమాచారంతో అటవీశాఖ అధికారులు కార్డ్ ఆన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి ఇళ్లల్లో భారీగా కలప దుంగలు, ఫర్నీచర్ లభ్యమైంది. కలప దుంగలను స్వాధీనం చేసుకుంటున్న అధికారులపై గ్రామస్తులు తిరబడ్డారు. వారిపైదాడి చేయడంతోపాటు వాహనాలను ధ్వంసం చేశారు. గ్రామస్తుల దాడిలో ఓ బీట్ ఆఫీసర్‌కు గాయాలయ్యాయి. అటవీశాఖ అధికారుల సమాచారంతో గ్రామానికి పోలీసు బలగాలు భారీగా చేరుకున్నాయి. పరిస్థితి అదుపుతప్పకుండా పోలీసులు గ్రామాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం గ్రామంలో పోలీస్ పికేటింగ్ కొనసాగుతోంది.

ఆదిలాబాద్ జిల్లా, కేశవపట్టణం గ్రామం మొదటి నుంచి కలప స్మగ్లింగ్‌కు పేరుగాంచింది. ఈ గ్రామంలో చాలా మంది కలప స్మిగ్లింగ్ చేసి జీవనోపాధిని పొందుతారు. అయితే గ్రామంలో పెద్ద మొత్తంలో కలప నిల్వలు ఉన్నాయన్న సమాచారంతో అటవీశాఖ అధికారుల బృందాలు అక్కడకు వెళ్లాయి. ఇళ్లల్లో ఉన్న కలపను స్వాధీనం చేసుకునే క్రమంలో ఈ ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. అధికారులు తమ ఇళ్లల్లో అక్రమంగా చొరబడి.. దురుసుగా ప్రవర్తించారని గ్రామస్తులు పేర్కొంటూ అధికారులపై తిరగబడ్డారు. తమ గ్రామంలోకి అధికారులు రావద్దని గ్రామస్తులు అంటున్నారు. అయితే గతంలో కూడా గ్రామస్తులకు కలప స్మగ్లింగ్ చేయవద్దని చాలా సార్లు చెప్పామని, అయినా వారు వినలేదని, ఈ నేపథ్యంలో తాము కార్డ్ ఆన్ సెర్చ్ నిర్వహిస్తుండగా ఒక్కసారిగా గ్రామస్తులు మూకుమ్మడి దాడికి పాల్పడ్డారని అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న కలపను అటవీ కార్యాలయానికి తరలించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. అయితే గ్రామస్తులు మాత్రం తమ అవసరాల కోసం ఉంచుకున్న కలప అని, ఎలా తీసుకుపోతారని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం గ్రామంలో పోలీస్ పికేటింగ్ కొనసాగుతోంది. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.




# అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరఢా.

ఐదంతస్తుల బిల్డింగ్‌ను ఓ వ్యక్తి కట్టారు. దీనిపై స్థానికుల నుంచి హైడ్రాకు పెద్దఎత్తున ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు నిన్న(శనివారం) అక్రమ నిర్మాణాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. అలాగే అయ్యప్ప సొసైటీలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై ఆయన సీరియస్ అయ్యారు. జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి వారందరికీ ఆయన షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు నేడు ఆ అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అక్రమ కట్టడమని హైకోర్టు నిర్ధారించిన తర్వాత కూడా ఉత్తర్వులను పట్టించుకోకుండా బిల్డింగ్ నిర్మించినట్లు తెలుస్తోంది. కూల్చివేతకు సంబంధించి జీహెచ్ఎంసీ అధికారులు షోకాజ్ నోటీసు ఇచ్చినా భవన యజమాని పట్టించుకోలేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కూల్చివేతలు ప్రారంభించారు.

# కోతలపాలన.. ఎగవేతల ప్రభుత్వం.

కాంగ్రెస్ గ్యారెంటీలన్ని నీటి మూటలేనని విమర్శించారు. రైతు భరోసాలో కౌలు రైతుల ఊసే లేదని, రైతు భరోసా మొన్నటి వరకు సంక్రాంతి నుండి ఇస్తామని ఉదర గొట్టారని.. ఇప్పుడు జనవరి 26 అని అంటున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం దగ్గర రైతుల డేటా మొత్తం ఉన్నప్పుడు మళ్ళీ సర్వేలు ఎందుకని ప్రశ్నించారు.

కాంగ్రెస్ అంటేనే మోసంకు నిర్వచనం..

కాంగ్రెస్ అంటేనే మోసంకు నిర్వచనమని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నుంచి రేవంత్ రెడ్డి వరకు ప్రజలను.. రైతులను మోసం చేసిన వారేనని లక్ష్మణ్ విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు అండగా బీజేపీ పోరాటానికి సిద్ధం అవుతుందన్నారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున రైతుల కోసం ఉద్యమం చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వంను వెంటాడతామని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేమని.. కాంగ్రెస్ నేతలు నేలకు ముక్కు రాసి ప్రజలను క్షమాపణలు కోరాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కాగా రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ (%ణతీ. ఖ. ఝుఎంష్ట్రమ్ఝుఅ%) అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్(%దీ=హ%) నేతలు తమ స్వార్థ రాజకీయాల కోసం ప్రజా సమస్యలను పక్కనపెట్టి విమర్శలకు దిగుతున్నారన్నారు.

## రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలు
# స్పష్టత లేదు

**హైదరాబాద్, జనవరి 5**
రేవంత్ ప్రభుత్వం ప్రజాఆకాంక్షలకు వ్యతిరేకంగా పని చేస్తోందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. శనివారం కేబినెట్ తీసుకున్న నిర్ణయాలు నిరాశపరిచాయని అన్నారు. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు కేబినెట్ నిర్ణయాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలు స్పష్టత లేదని మండిపడ్డారు. పెన్షన్ పెంపు, ఆరు గ్యారంటీలను పట్టించుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఇవాళ (ఆదివారం) హైదరాబాద్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ అవినీతి చర్యలపై దాటవేత ధోరణిని రేవంత్ ప్రభుత్వం అవలంభిస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌ది దూప్ ఫైట్ అని సెటైర్లు గుప్పించారు. తాను లేవనెత్తిన పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించకపోవడం ప్రభుత్వం తప్పు చేసిందనే దానికి నిదర్శనమని ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు.

హెటిరో స్కాంలో కోట్లాది రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. సివిల్ సప్లై అక్రమాలపై ఆధారాలు బయట పెట్టినా రేవంత్ ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ తప్పు ఒప్పుకుంటున్నారా అని నిలదీశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కంపెనీ వ్యవహారంలో ఇప్పటికైనా కళ్లు తెరవాలని అన్నారు. సీఎం రేవంత్ నియోజకవర్గం కొడంగల్ లిఫ్ట్ టెండర్లు గోల్‌మాల్ సంగతేంటని ప్రశ్నించారు. ఈ అన్ని అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం.. పోరాడుతాం ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఏలేటి మహేశ్వర్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.

ఆ ఫ్లైఓవర్‌కు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ పేరు పెట్టాలి: రాజాసింగ్

%ఆరంఘర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జూ పార్క్ నుంచి ఆరాంఘర్ చౌరస్తా వరకు కొత్తగా కట్టిన ఫ్లై ఓవర్ ప్రారంభం కార్యక్రమం రేపు ఉందని చెప్పారు. మొత్తం ఫ్లై ఓవర్ పైన ఎంఐఎం జెండాలు, బ్యానర్లు పెట్టారని మండిపడ్డారు. ఈ ఫ్లైఓవర్ రూ.800 కోట్లతో కట్టారని అన్నారు. ఈ ఫ్లై ఓవర్‌కు ఎంఐఎం సపరేట్ ఫండ్ ఏమైనా ఇచ్చిందా? అని నిలదీశారు. అన్ని బ్యానర్లు, పోస్టర్లు తొలగించాలని తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రిక్వెస్ట్ చేస్తున్నానని అన్నారు. ఓవైసీ పేరుపైన ఈ ఫ్లైఓవర్ పెడతారంట అని ఆరోపించారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ పేరును ఈ ఫ్లై ఓవర్‌కు పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డిని రాజాసింగ్ కోరారు.

# గిరిజన, ఆదివాసీలు చైతన్యంకావాలి
## కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ

నాగార్జునసాగర్, జనవరి 5 గిరిజన, ఆదివాసీలు చైతన్యం కావాలని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీ విజయ విహార్ అతిథి గృహంలో ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ఈ నెల 11వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహించే అఖిల భారత గిరిజన ఆదివాసీల కాంగ్రెస్ ప్రతినిధుల శిక్షణా తరగతులను టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్, ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ కొప్పుల రాజు, ఎంపీలు బలరాం నాయక్, రఘువీర్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గిరిజన ఆదివాసీల అభివృద్ధి కోసం రాహుల్ గాంధీ ఆశయాల సాధనకు, వారిని చైతన్యపరచడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. సాగర్‌లో వారం రోజులపాటు జరిగే శిక్షణ పొందిన నేతలు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయిలో గిరిజన ఆదివాసీలకు అవగాహన కల్పించాలన్నారు. గిరిజన, ఆదివాసీలు ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత ఉద్యోగాలు పొందాలన్నారు. బౌద్ధమతానికి నిలయంగా ఉన్న సాగర్‌లో ఇలాంటి శిక్షణా తరగతులు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. దేశంలో గిరిజనులు, ఆదివాసీలకోసం కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.

దేశ సంపద సంపన్నవర్గాలకు.. : మహేషకుమార్ గౌడ్

దేశంలో ఉన్న విలువైన సంపదను కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సంపన్న వర్గాలకు కట్టబెట్టాలని చూస్తోందని, అలాంటి ప్రయత్నం జరగకుండా వ్యతిరేకించే శక్తి ఒక్క రాహూల్ గాంధీకే ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్ అన్నారు. రాష్ట్ర ఏర్పాటులో గిరిజన ఆదివాసీల పాత్ర కీలకమైందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు గిరిజన ఆదివాసీలకోసం అనేక చట్టాలను అమలు చేసిందన్నారు. జల్, జంగిల్, జమీన్ నినాదానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఈ నినాదంతో రాహూల్ గాంధీ పాదయాత్ర కూడా చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే పీసా చట్టం వచ్చిందన్నారు. గిరిజన, ఆదివాసీల హక్కులకోసం కాంగ్రెస్ పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే రోల్ మోడల్‌గా మారిందన్నారు. ఆదివాసీల హక్కులను బీజేపీ, బీఆర్ఎసలు హరించివేస్తున్నాయన్నారు. మతం పేరుతో ఓట్లు అడుక్కునే పార్టీలు దేశంలో ఉండటం దురదృష్టకరమన్నారు. రాహూల్ గాంధీని ప్రధానిగా చూడాలంటే అందరం కలిసి పనిచేయాలన్నారు. మాజీ మంత్రి, సీనియర్‌నేత కుందూరు జానారెడ్డి అడ్డా సాగర్ అని అన్నారు. ఆయన అనుభవంతోనే రాష్ట్రంలో ముందుకెళ్తున్నామని తెలిపారు. మొదట ఇటీవల మృతి చెందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, ఎమ్మెల్యేలు జైవీర్‌రెడ్డి, బాలునాయక్, లక్ష్మారెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, నాయకులు నాగరాజు, శ్రీను, నరసింహరావు, మునినాయక్, నాగేశ్వర్ నాయక్, శంకర్ నాయక్, హరినాయక్, నాగేందర్‌నాయక్, పాల్గొన్నారు.



# పరకాల నియోజకవర్గం పలు అభివృద్ధి కార్యక్రమలకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి :బట్టి. విక్రమార్క








**వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /అక్షరం న్యూస్ :**
33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.ఇందిరమ్మ ఆత్మ భరోసా క్రింద త్వరలో భూమిలేని వ్యవసాయ కుటుంబాలు, కూలీలకు ప్రతి సంవత్సరం రూ. 12 వేలు.అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకెళుతున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నాడు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామంలో రూ 8 కోట్ల 32లక్షలతో నిర్మించే మూడు(మొగిలిచర్ల,గొర్రెకుంట గరీబ్ నగర్ ,విశ్వనాధపురం) 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేశారు. అంతకముందు రెడ్డిపాలెం సర్కిల్ వద్ద ఘనంగా స్వాగతం పలికే, భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ..పరకాల శాసనసభ్యులు సీనియర్ శాసనసభ్యుడైనప్పటికీ నిత్యం తన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధుల ఉంటాయన్నాడు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కోరిన నిధులను తప్పకుండా మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిసస్తోందని అన్నాడు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే ఆర్థికపరంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నను ఇచ్చిన వాగ్దానాలను నిబద్ధతతో 22 వేల కోట్ల రూపాయల మేర 2 లక్షల లోపు రుణాలను నేరుగా రైతుల ఖాతాలో పంపించి మాఫీ చేయడం జరిగిందన్నాడు.సాంకేతిక కారణాలవల్ల రుణమాఫీ కానీ వారి ఇంటింటికి సర్వే చేసి మిగిలిన వారికి కూడా రుణమాఫీ చేశామన్నాడు.సంక్రాంతి నుండి ప్రతి ఎకరాకు రైతు భరోసా అందిస్తామన్నారు.భూమిలేని వ్యవసాయ కుటుంబాలు, కూలీలకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల ఇందిరమ్మ ఆత్మ భరోసా క్రింద జనవరి 26 నుండి ప్రారంభిస్తామన్నాడు.కుల, మతాలకతీతంగా అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించుటకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ లను ఏర్పాటు చేస్తున్నామన్నాడు.

అనంతరం ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.

ఇప్పటివరకు పరకాల నియోజకవర్గంలో సుమారు 400 కోట్ల 79 లక్షల రూపాయల నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైనాయని, మరో 107 కోట్లు మంజూరే ప్రతిపాదనలో ఉన్నాయన్నాడు.రైతు రుణమాఫీ ద్వారా 26994 మంది రైతులకు 221 కోట్ల 27 లక్షల 64 వేల రూపాయల రైతు రుణమాఫీ జరిగిందని, అలాగే సీఎంఆర్ఎఫ్ నుండి 1092 మంది లబ్ధిదారులకు 4 కోట్ల 42 లక్షల 65 వేల రూపాయల్లో చెక్కులను పంపిణీ చేసామన్నాడు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ద్వారా 1483 మంది లబ్ధిదారులకు 14 కోట్ల 84 లక్షల 72, వేల 28 రూపాయల చెక్కులను పంపిణీ చేసామని, రైతు బీమా ద్వారా 142 మంది రైతులకు 7 కోట్ల పదిలక్షలు ఇచ్చామన్నాడు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని ఆహ్వానించి భూమి కోల్పోయిన రైతులకు 100 గజాల స్థలం ఇవ్వాలని కోరగా, ఇటీవల 863 మంది కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నాడు.863 ఇండ్లకు గాను 43 కోట్ల 51 లక్షల రూపాయలు, నాలాల అభివృద్ధి కోసం 169 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించడం జరిగిందన్నాడు.నియోజకవర్గం లో మినీ ఇండస్ట్రీ పార్కులు ఏర్పాటు చేయబోతున్నామని, మండలానికి ఒకటి చొప్పున సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తామన్నాడు.నిరుద్యోగ యువతీ యువకులకు త్వరలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపాడు. నడికూడ మండలంలో వేర్హౌస్ కార్పొరేషన్ నుండి వ్యవసాయ ఉత్పత్తిలో నిలువ చేసుకునే నిమిత్తం గోదాంలు ఏర్పాటు చేయబోతున్నామన్నాడు.పరకాల మున్సిపాలిటీ అభివృద్ధి పనుల కోసం 45 కోట్లతో డిపిఆర్ తయారు చేసామని అన్నాడు. ఇందులో భాగంగా టి యు ఎఫ్ ఐ డీసీ ద్వారా 15 కోట్లు కేటాయింపు, పాత నిధులు 9 కోట్లు ఉన్నాయని అన్నారు. మరో 20 కోట్లు సింగరేణి, కోల్ టీఎస్ జెన్కో నిధుల నుండి ఇప్పించి సహకరించాలని కోరాడు.అదేవిధంగా అక్కంపేట గ్రామం రెవెన్యూ గ్రామం గా తెలంగాణ రాజ పత్రం సంఖ్య 160/%+% తేదీ 15 మార్చ్ 2024 రోజున గెజిట్ రావడం జరిగిందని, ఈరోజు గ్రామ ప్రజలకు రాజ పత్రాన్ని అందజేశాడు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా , జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, ఎన్పిడిసిఎల్ ఎం డి వరుణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మురికి వాడలలో పిల్లల జీవన ప్రమాణాల పెంపుకు ఏబీఎఫ్ చొరవ అభినందనీయం

**- డైరెక్టర్ అభిలాష బిస్ట్**









రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 05/ అక్షరం న్యూస్:
మురికివాడలో పిల్లలకు జీవణ ప్రమాణాల గురించి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్ అన్నారు. ఆదివారం పోలీస్ అకాడమీలో వర్క్ షాప్ ను ఈ మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అభిలాష బిస్ట్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అక్షయ విద్య ఫౌండేషన్ చూపుతున్న చెరువు మరువలేనిదని అన్నారు. మురికి వాడలలో ఉండే పేదలకు జీవన ప్రమాణాలను పెంచుకునేందుకు అవకాశం లేకుండా పోతుందని అన్నారు. ఈ అక్షయ విద్య ఫౌండేషన్ లాంటి కార్యక్రమాలతో మురికివాడల్లో ఉండే పిల్లలకు అవగాహన నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం అందరికీ ఉపయోగకరమైందని వివరించారు. ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టేందుకు ముందుకు వచ్చిన అక్షయ విద్య ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. రాబోయే కాలంలో ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలని సూచించారు. సమాజ హితం కోసం ఇలాంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ నర్మద, ఏవీఎఫ్ ప్రతినిధులు కార్పొరేట్ కంపెనీ సభ్యులు, డిఎస్పి ఆదూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొని నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 05 /అక్షర న్యూస్**
మొగుడంపల్లి మండలం గొడిగార్ పల్లి గ్రామ మాజి సర్పంచ్ పెంటప్ప మాతృ మూర్తి మొగులమ్మ (తిమోతి నాన్నమ్మ ) మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతినీ తెలిపి వారికి మనో ధైర్యం తెలిపిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు. వారితోపాటుగా మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి , జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పాక్స్ చైర్మన్ మచ్చేందర్, మాజీ మొగుడం పల్లి మండల పార్టీ అధ్యక్షులు నారాయణ మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సురేష్, మాజి ఎంపీటీసీ తుకారాం,నాయకులు శ్రీనివాస్ ,సురేష్
తదితరులు ఉన్నారు.

## రోడ్లు డ్రైనేజీని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను సత్వరమే కూల్చివేయాలి :జాజాల రుద్రకుమార్

### ప్రభుత్వం చొరవ చూపి పేదలకు న్యాయం చేయాలి

**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 05/ అక్షరం న్యూస్:**
మణికొండ మున్సిపాలిటీలో అశోక డెవలపర్స్ అక్రమంగా రోడ్డును ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాన్ని వెంటనే ఆపాలని సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జాజాల రుద్ర కుమార్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని నెమలి నగర్ జెఎన్ఆర్ కాలనీ రోడ్లు, డ్రైనేజీలను కాపాడాలని సిపిఎం పార్టీ తరఫున కాలనీని సందర్శించారు. ఈ మేరకు ఆయన అక్రమంగా ఆక్రమించి నిర్మిస్తున్న నిర్మాణాల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రుద్ర కుమార్ మాట్లాడుతూ.. ఇటీవల అశోక డెవలపర్స్ భారీ అపార్ట్మెంట్లు ప్రాజెక్టు ప్రారంభించిందని అన్నారు. అనేక సంవత్సరాల నుంచి ప్రభుత్వం వేసిన రోడ్లను అశోక డెవలపర్స్ ఆక్రమించడం బాధాకరమని అన్నారు. ఏకంగా ప్రహరీ గోడనే అడ్డుగా నిర్మించడం ఏంటని ప్రశ్నించారు. కోటర్స్ పక్కన బ్లాక్ నెంబర్ 16, 17, 18 లకు ఆనుకొని డ్రైనేజీ రోడ్డు ను గత గ్రామపంచాయతీ అధికారులు ఏర్పాటు చేశారన్నారు. డ్రైనేజీ రోడ్డును ఆక్రమించి కోటర్స్ ను అనుకొని ప్రహరీ గోడ కాంక్రీట్ బ్లడ్ తో 25 ఫీట్ల ఎత్తున గోడ నిర్మించడం ఏంటని ప్రశ్నించారు. దౌర్జన్యంగా అశోక డెవలపర్స్ ప్రహరీ గోడలు నిర్మిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఈ మేరకు స్పందించాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సత్వరమే స్థానికంగా పర్యటించి ఆర్డీఓ, తహసీల్దారుల ఏర్పాటు చేసి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు. అవసరమైతే హైడ్రా అధికారులు ప్రహరీగోడను కూల్చివేయాలని తెలిపారు. పరిష్కరించని ఎడల సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు బచ్చలకూర స్వామి, సిపిఎం పార్టీ గండిపేట్ మండల కమిటీ సభ్యులు జి నాగేష్ గౌడ్, బి లక్ష్మణ్ కుమార్ గౌడ్, ఎం అశోక్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన లింగాయత్ కార్యవర్గ సమావేశం



**సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 05 /అక్షర న్యూస**
సంగారెడ్డి జిల్లా లో జరిగిన నూతన లింగాయత్ కార్యవర్గ సమేశవేశానికి ముఖ్య అతిథులగా విచ్చేసిన చింత ప్రభాకర్ మరియూ ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంస్ చైర్మన్ మల్కాపురం. శివకుమార్ హాజరుఐ. ఈసందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ. లింగాయత్ లో కోసం తమ ప్రభుత్వ హయాంలో ఎంతగానో కృషి చేశామని రానున్న రోజుల్లో కుడా లింగాయత్ లకోసం తమ వంతు కృషి చేస్తామని. అంటూ నూతనంగా ఎన్నికైన వారికీ శుభాకాంక్షలు తెలియజేస్తు మీవంతు కృషి సమాజం కోసం చెయ్యాలని కొనియాడారు.

## శేఖపూర్ లో మైసమ్మ అమ్మవారికి బోనాలు



**సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 05 / అక్షరం న్యూస్**
జహీరాబాద్ మండలం శేఖపూర్ గ్రామంలో ఆదివారం మైసమ్మ అమ్మవారికి మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పులతో పోతురాజులు శివశక్తులతో విన్యాసాలు, శివసత్తుల పూనకాలు. ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారికి దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు బోనాలో మరియు గ్రామస్తులకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## తెలంగాణ ఆర్ఎంపీ, పిఎంపి, సిపి అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ముంగి జైపాల్ రెడ్డి,

**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 05/ అక్షరం న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ,పిఎంపి, సిపి అసోసియేషన్ నూతన క్యాలెండర్ను టిపిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి, పిఎంపి, సిపి అసోసియేషన్ 18 వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముంగి జైపాల్ రెడ్డి, నార్సింగి మున్సిపల్ చైర్మన్ నాగపూర్ణ శ్రీనివాస్ తో కలిసి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ నూతన సంవత్సరంలో అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సమాజ హితం కోసం అసోసియేషన్ పనిచేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయబాబు, నార్సింగ్ మున్సిపల్ కౌన్సిలర్లు, రామేశ్వరం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# అంబరాన్నంటిన సిపిఐ శ్రేణుల సంబురాలు..

**కార్పొరేషన్ ఏర్పాటుపై వెల్లువెత్తిన ఆనందం..**
**కార్పొరేషన్ ఏర్పాటుతో అవధులులేని అభివృద్ధి సాధిస్తాం ...**
**కార్పొరేషన్ కల సాకారం చేసుకున్న నేత 'కూనంనేని'**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా..**







భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / జనవరి 5 / అక్షరం న్యూస్ : – కొత్తగూడెం, పాల్వంచ జంట పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామాలను కలుపుతూ రాష్ట్ర ప్రభుతం కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఏజెన్సీ ప్రాంతాలకు జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం కార్పొరేషనుగా మార్పు చెందుతుండటంతో నగరాలకు ధీటుగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది అవకాశాలు మెరుగుపడే అవకాశాలు ఏర్పడనున్నాయి. కార్పొరేషన్ ఏర్పాటుపై పట్టుబట్టి సాధించిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుకు అన్ని వర్గాల ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కార్పొరేషన్ ప్రకటన వెలువడటంతో సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం సంబరాలు జరిపారు. బాణ సంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు, స్వీట్లు పంచి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు ఎమ్మెల్యే కూనంనేని కల అని, కార్పొరేషన్ ఏర్పాటుపై ద్రుష్టి సారించిన కూనంనేని ఏడాది కాలంగా ప్రభుత్వ పెద్దలతో జరిపిన చర్చలు, సంప్రధింపులు ఫలితాన్నిచ్చాయని అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటె వల్ల జంటపట్టణాలు, సుజాతనగర్ మైదాన ప్రాంత గ్రామాలతోపాటు పరిసర పాంతాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, మాచర్ల శ్రీనివాస్, పొలమూరి శ్రీను, దుర్గ, ధర్మరాజు, సత్యనారాయణాచారి, రామమూర్తి, యాకుబ్, బండి రమేష్, ఖయూమ్, లక్ష్మి, అజయ్, యాండ్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొ: జయశంకర్ గ్రౌండ్ లో జరుగుతున్న పనులను పరిశీలించిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్....



**భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / జనవరి 05 / అక్షరం న్యూస్ :-**

రుద్రంపూర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ లో ది.05/01/2025 రోజున వర్కర్స్ మరియు స్పోర్ట్స్ మెన్ అభ్యర్ధన మేరకు ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ప్రొ: జయశంకర్ గ్రౌండ్ లో జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగింది, ఏదైతే గ్రాస్ ఏర్పాటు చేస్తున్నారు అది ఫుల్ ఫీల్ కాకపోవడం వల్ల స్పోర్ట్స్ మెన్ లకు ఇబ్బంది అవుతున్నది, గ్రాస్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోష కరమైనదిగా భావిస్తూ, 11 ఏరియాలలో ఎక్కడ లేని విధంగా కొత్తగూడెం ఏరియా లో ఫ్లడ్ లైట్స్ మరియు గ్రాస్ ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని భావిస్తూ, గ్రౌండ్ లో జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయకపోవడం వల్ల వాకర్స్ కు ఇబ్బంది అవుతున్నది, గతంలో రిప్రజెంటేషన్ చేసిన విధంగా ఏదైతే క్రికెట్ మరియు గ్రాస్ గ్రౌండ్ ఏర్పాటు చేస్తున్నారో అదేవిధంగా అథ్లెటిక్స్ కోసం రన్నింగ్ ట్రాక్ మరియు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, ఇప్పుడు జరుగుతున్న గ్రాస్ పనులతో పాటు వాకింగ్ రన్నింగ్ ట్రాక్లు కూడా ఏర్పాటు చేయాలని గ్రౌండ్లో స్టేజ్ ఒకటి ఏర్పాటు చేయాలని, అలాగే ఎస్%ఒ% పి.సి, నుండి సెక్యూరిటీ గార్డ్ ను ఏర్పాటు చేయాలని రజాక్ ను కోరడమైనది, రజాక్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ను కలిసి పైన పేర్కొన్న సదుపాయాలను వారికి తెలియజేస్తామని పేర్కొన్నారు, వీరితో పాటు ఉద్యోగులు, వాకర్స్, అథ్లెటిక్స్, తదితరులు పాల్గొన్నారులి

# సీఎం కప్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన సైనిక్ స్కూల్ విద్యార్థి



**చొప్పదండి/ కరీంనగర్,జనవరి 05 (అక్షరం న్యూస్ )**


హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో జరుగుతున్న సీఎం కప్ బాక్సింగ్ పోటీలలో 46 –48 కిలోగ్రామ్స్ విభాగంలో చొప్పదండి మండలము లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల రుక్మాపూర్ కు చెందిన విద్యార్థి మాస్టర్ కే.నరేష్ కాంశ్య పతకం గెలుచుకున్నాడు . ఈ విద్యార్థిని, బాక్సింగ్ కోచ్ శ్రీకాంత్ ను పాఠశాల డైరెక్టర్ కర్నల్ కే. సీ రావు, ప్రిన్సిపల్ జి కాళహస్తి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రమోద్ రాజు , సిబ్బంది అభినందించారు.

# ముఖ్యమంత్రికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన కూనంనేని..

**హైద్రాబాద్లో వరుసభేటీలతో ఎమ్మెల్యే బిజీ బిజీ..**
**కార్పొరేషన్, విమానాశ్రయం ఏర్పాటు నా చిరకాల వాంఛ : కూనంనేని.**









భద్రాద్రి కొత్తగూడెం / హైద్రాబాద్ / జనవరి 05 / అక్షరం న్యూస్ : – కొత్తగూడెం టౌన్, పాల్వంచ పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని కొన్నిగ్రామాలను కలిపి కార్పొరేషన్గా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడటంతో అందుకు కృషి చేసిన కొత్తగుడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. హుటాహుటిన హైద్రాబాద్ వెళ్లిన కూనంనేని మంత్రులతో వరుసబెట్టి అయ్యారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను కలుసుకొని పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతం అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు వల్లే సాధ్యమని గుర్తించి ఏడాదికాలంగా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఒప్పించి కార్పొరేషన్ సాధించడం జరిగిందని, ఇది కొత్తగూడెం నియోజకవర్గం మరింత అభివృద్ధి సాదించేందుకు దోహదపడుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు.

**నియోజకవర్గంలో త్వరలో విమానాశ్రయం :**

గరీబీపేట కేంద్రంగా త్వరలో విమానాశ్రయం ఏర్పాటుకు జరగబోతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. విమానాశ్రయం స్థలం సర్వే చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్పోర్ట్ అథారిటీకి రూ.38 లక్షలు మంజూరు చేసిందని కూనంనేని తెలిపారు. ఎయిర్పోర్ట్ ఏర్పాటుపై ప్రేత్యక దృష్టి సారించి ఆనతికాలం ఎయిర్పోర్ట్ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో వెనుకడుగువేసేది లేదన్నారు, అనునిత్యం శ్రమించి ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి .పాటిల్ .



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 05 / అక్షరం న్యూస్ : –**

జనవరి 06 వ తేదీ సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# బిడ్డల ఉజ్వల భవిష్యత్తే ప్రభుత్వ ధ్యేయం

- పెంచిన డైట్ చార్జీల మేరకు మెనూ పెడుతున్నారా లేదా పరిశీలించేందుకే పర్యటన
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**యాదాద్రి భువనగిరి,నవంబర్ 05 (అక్షరం న్యూస్)**

బిడ్డల భవిష్యత్తు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు..రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే మన బిడ్డలు బాగుండాలని,వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం డైట్,కాస్మోటిక్ ఛార్జీలను పెంచిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.ఆదివారం ఆయన హైదరాబాదు నుంచి వరంగల్ వెళుతూ మార్గమధ్యలో బీబీనగర్ లోని ఎస్సీ,బిసి బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.విద్యార్థులకు అందుతున్న మెనూ,కాస్మోటిక్ ఛార్జీల వివరాలను విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు.డైట్ చార్జీలు పెంచక ముందు,పెంచిన తర్వాత మెనూలో వచ్చిన మార్పులు.. నాణ్యత పాటిస్తున్నారా లేదా,శుభ్రత ఎలా ఉందని,అన్ని విశేషాలు అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత స్టోర్ రూమ్,తరగతి గదులను స్వయంగా తిరిగి పరిశీలించారు.విద్యార్థినీలకు అందుతున్న వైద్య సహాయం,వారి ఆరోగ్య వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పరిశీలించారు.బోధన,బోధ నేతర సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తదుపరి మీడియాతో మాట్లాడుతూ ...సంక్షేమ వసతిగృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల డైట్,కాస్మోటిక్ చార్జీలు పెంచిన ప్రజా ప్రభుత్వం అని తెలిపారు.విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందితేనే వారు శారీరకంగా మానసికంగా బలంగా ఎదుగుతారని,ఎదిగే సమయంలో కావలసిన పోషకాలు అందిస్తేనే మెదడు చురుకుగా పనిచేసి,టీచర్లు బోధించే పాఠాలను పూర్తిస్థాయిలో అర్థం చేసుకుంటారని అన్నారు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని డైట్,కాస్మోటిక్ ఛార్జీలు పెంచినట్టు తెలిపారు.పెంచిన చార్జీల మేరకు హాస్టల్లో మెనూ అందిస్తున్నారా లేదా అనే విషయాలను నెలలో ఒకసారి హాస్టల్లో పర్యటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు యావత్ క్యాబినెట్ నిర్ణయించిందని,అందులో భాగంగా తాను ఆదివారం బీబీనగర్ హాస్టల్ ను సందర్శించినట్లు ఆయన తెలిపారు.క్యాబినెట్ సహచరులు మొదలు ఐఏఎస్,ఐపీఎస్ అధికారులు తరచూ రెసిడెన్షియల్ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అందుతున్న సౌకర్యాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తారని మంత్రి తెలిపారు.



# రైతులను మరోసారి ధగా చేసిన కాంగ్రెస్...

**రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి...**
**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్.**




**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 05 / అక్షరం న్యూస్ : –**

రాష్ట్ర రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి దగా చేసిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. రైతుబంధు పెట్టుబడి సాయాన్ని పెంచుతామని, రైతుభరోసాకు ఏటా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. శనివారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో మాత్రం రైతుల ఆశలను అడియాసలు చేసిందన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి ప్రతీ సీజన్ లో రూ.7,500 ఇస్తామని చెప్పి రూ.6,000 వేలకు కుదించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రుణమాఫీని సగం మందికి కూడా ఇవ్వలేదని,బోనస్ ఇస్తామన్న హామీ బోగస్ అయ్యిందని.పంట భీమా పత్తా లేదని రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లబ్ధి పొందాలని రైతు భరోసా డ్రామా మొదలు పెట్టారని కానీ రాష్ట్ర రైతులు మీరు చేస్తున్న నమ్మకద్రోహాన్ని క్షమించరని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతారని కామేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టో లో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం కోత లేకుండా పూర్తి స్థాయిలో రైతు భరోసా చెల్లించాలని డిమాండ్ చేశారు.

# గుడిమల్కాపూర్ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలి : టిపిసిసి ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి

**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 05/ అక్షరం న్యూస్:**

గుడి మల్కాపూర్ మార్కెట్ అభివృద్ధికి నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ అన్ని విధాల కృషి చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి సూచించారు. రాష్ట్రంలో మార్కెట్ల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఆయన వివరించారు. ఆదివారం గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియమితులైన తలారి మల్లేష్ పార్టీ శ్రేణులతో కలిసి ముంగి జైపాల్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ముంగి జైపాల్ రెడ్డిని వారు సన్మానించారు. అనంతరం ముంగి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ తగిన గుర్తింపు ఇస్తుందని అన్నారు. తలారి మల్లేష్ నిరంతరం పార్టీ తరఫున ప్రజాసేవకు అంకితమై పని చేస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం ఆయనకు కీలక బాధితులు అప్పగించిందని వివరించారు. తలారి మల్లేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా అభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓం ప్రకాష్ రెడ్డి, నార్సింగి మార్కెట్ చైర్మన్ కోట వేణు గౌడ్, శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అగని కళాశాలల వేధింపులు.... విద్యార్థి ఆత్మహత్య

### చదువు ఒత్తిడితో నేలరాలుతున్న రేపటి పౌరులు

### కాలేజీకి లేటుగా వచ్చావంటూ కాలేజి యాజమాన్యం వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న ...పవార్




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జనవరి.05/ అక్షరం న్యూస్:** నేటి బాలలే రేపటి పౌరులు అని ఉన్నత చదువులు చెప్పి దేశ పౌరులుగా తీర్చి దిద్దాల్సిన ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ... ర్యాంకుల వేటలో విద్యార్థులకు వేధింపులకు గురి చేస్తూ కన్న తల్లిదండ్రులకు శోక సంద్రంలో ముంచుతున్నాయి. ఉదయం 6గంటల నుంచి రాత్రి 8గంటల ప్రత్యేక క్లాసులు అంటూ విద్యార్థులకు మానసికంగా వేధిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడమే కాకుండా వారి ఆత్మ హత్యలకు కారణమవుతున్నారు. ఉన్నత చదువులు చదివి కుటుంబాన్ని ఆదుకుంటాడని ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లితండ్రులకు శోకసంద్రలో ముంచిన సంఘటన కొత్తగూడెం పట్టణ విద్యానగర్ కాలని లో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం చుంచుపల్లి మండలం అంబేద్కర్ నగర్ కు చెందిన శనగ వెంకటేశ్వరరావు కుమారుడైన శనగ పవార్ స్థానిక ప్రైవేట్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపిసి చదివేందుకు స్థానిక ప్రైవేట్ కళాశాలలో చేరాడు. పవార్ పదవ తరగతి లో పదికి పది, ఇంటర్ మొదటి సంవత్సరం లో రెండవ ర్యాంక్ సాధించి చదువులో మొదటి వరుసలో ఉండే పవార్ ను కళాశాల యాజమాన్యం వేధిస్తూ ఆఖరి బెంచ్ లో కూర్చో బెట్టడమే కాకుండా, కళాశాలకు ఒక్క రోజు ఆలస్యంగా వచ్చినందుకు తనను హేళన చేస్తూ వేధింపులకు గురిచేస్తుండడంతో , గత వారం రోజులుగా విద్యానగర్ కాలని లోని అమ్మమ్మ ఇంట్లో నే ఉండి చదువుకుంటున్న సందర్భంలో ఉదయం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని మరణ వార్త విన్న తల్లితండ్రుల అక్రందనలతో ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలు మార్మోగాయి. అతని మరణ వార్త విన్న తోటి విద్యార్థులు పెద్ద ఎత్తున ఆసుపత్రికి చేరుకున్నారు. తల్లి తండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. 'స్టూడెంట్స్ సూసైడ్స్' యాన్ ఎపిడెమిక్ స్వీపింగ్ ఇండియా'దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు ఏటా భారీగా పెరిగిపోతున్నాయని తాజా నివేదిక ఒకటి ఆందోళన వ్యక్తం చేసింది. విద్యార్థుల ఆత్మహత్యల వార్షిక పెరుగుదల రేటు దేశంలోని జనాభా పెరుగుదల రేటును కూడా దాటేసిందని తెలిపింది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) సమాచారం ఆధారంగా ఐసీ3 స్వచ్ఛంద సంస్థ ఈ నివేదికను రూపొందించింది. పోలీసు రికార్డులకు ఎక్కని ఆత్మహత్యలు కూడా కలిపితే ఈ రేటు మరింత ఆందోళనకరస్థాయిలో ఉంటుందని నివేదిక పేర్కొంది. 'స్టూడెంట్స్ సూసైడ్స్' యాన్ ఎపిడెమిక్ స్వీపింగ్ ఇండియా' పేరిట రూపొందించిన ఈ నివేదికను యాన్యువల్ ఐసీ3 కాన్ఫరెన్స్ అండ్ ఎక్స్‌పో–2024లో విడుదల చేశారు. దీన్ని బట్టి చూస్తే మన దేశంలో విద్యా వ్యవస్థ విద్యార్థుల పట్ల ఎంత క్రూరంగా ప్రవర్తిస్తుందో అర్థమవుతోంది. అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలను అన్ని రకాల సవాళ్లను ఎదుర్కొనేలా తర్ఫీదు నివ్వాలి, పిల్లలతో సరదాగా ఉంటూ,వారి రోజు వారి దినచర్యలపై కొద్ది సేపు సమయం కేటాయించి మంచి చెడు పై మాట్లాడి, వారితో తగు కాలక్షేపం చేయాలి. ప్రతి నెల కళాశాల యాజమాన్యం పేరెంట్స్ మిట్ ఏర్పాటు చేసేలా తల్లిదండ్రులు వారిపై ఒత్తిడి తేవాలి. స్టూడెంట్స్ సూసైడ్ ను నిరోధించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

## ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవు రౌడీ షీటర్లు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ఐ రమేష్



**ఓదెల/పెద్దపల్లి జనవరి 05(అక్షరం న్యూస్)**
రౌడీ షీటర్స్ సత్రువర్తనతో మెలగాలి. నేర ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవుఅని పోత్కపల్లి ఎస్సై .దీకొండ రమేష్. అన్నారు పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్‌కు పోత్కపల్లి ఎస్సై .దీకొండ రమేష్ పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై .దీకొండ రమేష్ మాట్లాడుతూ వారి జీవన విధానంతో పాటు, ప్రస్తుత వారి కుటుంబం స్థితిగతులను గురించి అడిగి తెలుసుకుని, గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారు నేర ప్రవృత్తిని వీడి మంచి ప్రవర్తనతో జీవించాలన్నారు. శాంతి భద్రతలకు మరియు ప్రజల స్వేచ్ఛ, హక్కులకు భంగం కలిగిస్తూ వారిపై దాడులకు పాల్పడితే సహించేది లేదని, తీరు మారకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, షీటర్లపై పిడి యాక్ట్ పెట్టేందుకు సైతం వెనకాడమన్నారు. ప్రతి 6 నెలలకు ఒక్కసారి చెడు ప్రవర్తన కలిగిన వారిని బైన్డోవర్ చేయడం వలన వారిపై పోలీస్ నిఘా ఉంటుంది కాబట్టి వారి కదలికలు మరియు ప్రవర్తన గురించిన విషయాలు తెలుసుకొవడం జరుగుతుంది. బైండొవర్ కాలంలో ఏదైనా నేరం కు పాల్పడినట్లు అయితే జరిమానా తో పాటు గా జైలు శిక్ష కూడా పడడం జరుగుతుంది. ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలి, చట్టవిరుద్ధంగా పని చేసే వారి పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తామని, సమాజానికి హాని కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు ఎస్సై దీకొండ రమేష్ అన్నారు

## ధర్మారం టోల్ ప్లాజా వద్ద వాహనదారులకు అవగాన కల్పించిన ఆర్డీఓ సుభాష్



**మద్నూర్ / జనవరి 05(అక్షరం న్యూస్ –కామారెడ్డి )**
కామారెడ్డి జిల్లా పిట్లం మండలం ధర్మారం జాతీయ రహదారిపై ఉన్నటువంటి టోల్ ప్లాజా వద్ద ఆర్డీఓ అధికారులు సుభాష్, రజని వాహనదారులకు అవగాన కల్పించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులకు అవగాన కొరకు జనవరి 01 నుండి జనవరి 31 వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆర్డీఓ అధికారి సుభాష్ ఆధ్వర్యంలో వాహనాలకు ప్రమాదాలు జరగకుండా వెనుక వైపు రెడ్డి స్టిక్కర్స్ పెట్టి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టడం జరిగింది. టోల్ ప్లాజా వద్ద నుండి వెళ్లే వాహన డ్రైవర్లకు మధ్యాపానం , అతివేగం తో వాహనాలు నడపారాదని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండ హెల్మిట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలనీ కోరారు. కార్లు నడుపే డ్రైవర్లు తప్పకుండ సిట్ బెల్ట్ ధరించాలని, లారీలు, ఆటోలు నడుపే డ్రైవర్లకు సురక్షితంగా వాహనాలు నడపాలని కోరారు.

## లక్కమారికాపు కుల సంఘం సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 05 అక్షరం న్యూస్:**
మండలంలోని గంగారం గ్రామపంచాయతీలో గల ఉషన్నపల్లి లక్కమారి కాపు కులం సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు రాష్ట్ర ఉపాధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు మాజీ సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి ఆధ్వర్యంలో కుల సంఘం సభ్యులు సమావేశమయ్యారు ఈ సమావేశంలో నూతన అధ్యక్షులుగా ముస్కు మల్లారెడ్డి (దేవయ్య) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులుగా అనుముల రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా అనుముల చంద్రయ్య, సహాయ కార్యదర్శిగా ఆవుల రామన్న, కోశాధికారిగా ముస్కు రామన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ముఖ్య సలహాదారులుగా ముస్కు (డిగ్రీ) తిరుపతి, ముస్కు అంజయ్య, ముస్కు కొండయ్య, అనుముల (ట్రాక్టర్) రాజిరెడ్డి వ్యవహరించారు ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన లక్కమారికాపు కుల సంఘం అధ్యక్షులు ముస్కు మల్లారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో గ్రామంలోని లక్కమారి కాపు కుల బాంధవులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలాగే లక్కమారి కాపు జిల్లా రాష్ట్ర స్థాయి సమావేశాలలో పాల్గొని కుల అభివృద్ధికి తోడ్పడతానని తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు గ్రామంలోని కాపు సంఘం సమస్యలు సంగం దృష్టికి తీసుకువచ్చినచో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు ఈ సమావేశంలో లక్కమారి కాపు కుల సంఘం ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి.



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) జనవరి 5, అక్షరం న్యూస్.**
క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని పెద్దపల్లి జిల్లా యూత్ ఆఫీసర్ రాంబాబు అన్నారు. సుల్తానాబాద్ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నెహ్రూ యువ కేంద్రం, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన 150 మంది క్రీడాకారులను పరిచయం చేసుకొని వాలీబాల్,కబడ్డీ, అథ్లెటిక్స్, షటిల్ బ్యాట్మెంటన్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు మార్గంలో నడవకుండా సన్మార్గం లో నడవడానికి క్రీడలు దోహదపడతాయని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర దారుఢ్యనికి దోహదపడతాయని అన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని అన్నారు. వాలీబాల్ విజేతగా సుల్తానాబాద్ జట్టు, ద్వితీయ బహుమతిగా సుల్తాన్పూర్ జట్టు గెలుచుకున్నారు. కబడ్డీ పోటీలలో పోత్కపల్లి జట్టు ప్రథమ బహుమతి గెలుచుకోగా సుల్తానాబాద్ జట్టు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. షటిల్ బ్యాడ్మింటన్, రన్నింగ్,షాట్ పుట్ విజేతగా నిలిచిన జట్లకు రూ 4 వేల విలువగల స్పోర్ట్స్ కిట్, మెడల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.జీ.పీ డి ఆంజనేయులు,స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి, సీనియర్ క్రీడాకారుడు జిలాని, సత్యం సతీష్,నెహ్రూ యువ కేంద్రం సభ్యులు మహేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నీలకంఠ చెరువు శిఖరంలో ఉన్న దుకాణాలను తొలగించాలి



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 5 అక్షరం న్యూస్:**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని నీలకంఠ చెరువు శిఖరంలో ఉన్న చిరు వ్యాపారుల దుకాణాలను వెంటనే తొలగించాలని నోటీసులు జారీ చేసినట్లు ఎంపీఓ కిరణ్ తెలిపారు. కొన్ని సంవత్సరాల క్రితం ఈ చెరువు శిఖరంలో కొంతమంది వ్యాపారస్తులు టేలాలు గాని, రేకుల షెడ్లు, పందిర్లు ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేసుకుంటూ వారి యొక్క జీవనం సాగిస్తూ ఉండేవారు. గత కొంతకాలంగా సంబంధిత సిబ్బందితో చెరువు శిఖరంలో ఉన్న దుకాణాలను జెసిబితో తొలగించడం జరిగింది. ఈ చెరువు శిఖరంలో ఉన్న కొంతమంది బీద కుటుంబాలు రోడ్డున పడ్డాయి. కొంతమంది వ్యక్తులు జీవనాధారం కోసం వ్యాపారం చేసుకోవాలనే ఉద్దేశంతో చెరువు శిఖరంలో కాలి స్థలంగా ఉండగా అధికారులతో మాట్లాడుకోని టెలాలు ఏర్పాటు చేసుకొని గుడిసే వేస్తున్న క్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది దృష్టికి పోగా వెంటనే తొలగించాలని నోటీసులు జారీ చేశారు. చెరువు శిఖరంలో ఉన్న వ్యాపారస్తుల టేలాలు తొలగిస్తారా లేదా గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పెద్దపల్లి టౌన్ జనవరి 05 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కల్యాణ మండపంలో 1998–99 సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యకమానికి సిద్దార్థ సెకండరి పాఠశాలలో బోదించిన ఉపాధ్యాయులు బాదం రమేష్ మాలకొండయ్య వెంకటస్వామి శ్రీనివాస్ సుప్రపసన్న.రమేష్ అహ్మది భేగంలు హాజరై మాట్లాడారు విద్యార్థి దశలో మేము మిమ్మల్ని మంచి మార్గంలో నడవాలని కొన్ని సందర్భంలో కొట్టడం జరిగింది వాటిని మీరు తప్పు పట్టుకోవద్దన్నారు విద్యార్థి దశ నుంచి మీరు అన్ని రంగాల్లో సెటిలయ్యరన్నారని మీరు అందరూ మంచి లక్ష్యణాలను అలవర్చుకొని మీ విద్యార్థుల్లో ఎవరికైనా పిల్లలను చదివించే స్తొమత లేని వారికీ మీ వంతు సహకారాలు అందించాలని అన్నారు పూర్వ విద్యార్థి ఆంజనేయులు నృత్యం చేసి అలరించారు ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది పూర్వ విద్యార్తులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్ ప్రవేశలకు దరఖాస్తులు ఆహ్వానం ప్రిన్సిపాల్ నర్సాగౌడ్



**మద్నూర్ / జనవరి 05 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల) లో వచ్చే విద్య సంవత్సరానికి 6 వ తరగతి నుండి 7, 8,9,10, తరగతి వరకు ఉన్నటువంటి ఖలీలకు ఆన్లైన్ ద్వారా విద్యార్థులు అప్లై చేసుకోవాలని ప్రిన్సిపాల్ నర్సాగౌడ్ పత్రిక ప్రకటన ద్వారా తెలుపడం జరిగింది. విద్యార్థులు తమ యొక్క దరఖాస్తులను తేది జనవరి 06 నుండి ఫిబ్రవరి 28 తేది వరకు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని సూచించడం జరిగింది. వచ్చే విద్య సంవత్సరం 6 వ తరగతి లో 100 సీట్లు ఉన్నాయెడల విద్యార్థులు సువర్ణ అవకాశం తో అప్లై చేసుకొని ప్రవేశ పరీక్ష ద్వారా సిటు సాధించాలని కోరారు. దీని తో పాటు 7, 8, 9, 10, తరగతి లో మిగిలిన సిట్ల కొరకు అప్లై చేసుకొని ఆయా తరగతిలో సిటు సాధించాలని కోరారు. పరీక్ష తేది ఏప్రిల్ 13 తేదీన పరీక్ష ఉంటదని తెలిపారు. 6వ తరగతి పరీక్ష కొరకు సమయం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, అదే రోజు 7నుండి 10వ తరగతి కొరకు మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు పరీక్ష ఉంటదని తెలిపారు. మోడల్ స్కూల్ లో ఇంగ్లిష్ మీడియం ద్వారా విద్యార్థులకు విద్య బోధన అందించడం జరుగుతుందని తెలిపారు.

# 12 గ్రామాలతో కొత్తకొండ..!

### కొత్త మండలం ఏర్పాటుకు అడుగులు
### ఇప్పటికే ప్రతిపాదనలు పంపిన అధికారులు







**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 05(అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లాలో నూతన మండలం ఏర్పాటు కానుంది. ఇప్పటికే కొత్త మండలం ఏర్పాటుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ గ్రామపంచాయతీ నూతన మండలంగా ఏర్పాటు కానుంది. భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్, ముస్తఫాపూర్, కొత్తకొండ, మల్లారం రెవెన్యూ గ్రామాలతో పాటు బొల్లోనిపల్లి, రాంనగర్, గొల్లపల్లి, చంటయ్యపల్లి, వీర్లగడ్డ తండా, రసూల్ పల్లి, నూతన గ్రామపంచాయతీ వీరభద్ర నగర్, వేలేరు మండలం నుండి భీమదేవరపల్లి మండలంలో కలిపిన ఎర్రబెల్లి గ్రామాలు నూతన మండలంగా ఏర్పాటు కానున్న కొత్తకొండలో కలువనున్నాయి. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపినట్లుగా తెలుస్తోంది. కొత్తకొండను నూతన మండలంగా ఏర్పాటు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం నూతన మండలం ఏర్పాటుకు అడుగులు వేస్తున్నట్లుగా తెలుస్తోంది. నూతన మండలం ఏర్పాటు పట్ల కొత్తకొండ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిపాదనలు పంపించాం..ఆర్. ప్రవీణ్ కుమార్ తహసిల్దార్, భీమదేవరపల్లి మండలం భీమదేవరపల్లి మండలం నుంచి 12 గ్రామాలు కలిపి కొత్తకొండ మండలం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, జిల్లా కలెక్టర్ కు పంపించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్ రాగానే నూతన మండలం ఏర్పాటు చేయడం జరుగుతుంది.

## చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జనవరి 5, అక్షరం న్యూస్.**
మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులతో, సహచర ఎమ్మెల్యేలతో, ఎమ్మెల్సీలతో పాటు సలహాదారులతో కలిసి ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే విజయరమణ రావు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తే కఠిన చర్యలు-ఎస్ ఐ ఉమాసాగర్



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-** కోడిపందాలు పేకాట బెట్టింగ్ వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆర్ ఉమాసాగర్ హెచ్చరించారు.ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామ శివారులోని చెరువు సమీపంలో కొంతమంది చట్ట విరుద్ధంగా కోడిపందాలు ఆడుతున్నారని సమాచారం మేరకు ఎస్ ఐ తమ పోలీస్ సిబ్బందితో కలిసి దాడి చేయగా కోడిపందాలు ఆడుతున్న ఎనిమిది మందిని పట్టుకొని వారి వద్ద నుంచి 4570 నగదు మూడు కోడిపుంజులు 8 కోడి కత్తులు ఏడు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉమాసాగర్ తెలిపారు.

## పల్లాను కలిసిన రఘునాథపల్లి బీఆర్ఎస్ నాయకులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్)జనవరి 05:**
జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనగామ శాసన సభ్యుడుపల్లా రాజేశ్వర రెడ్డిని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్, మాజీ జడ్పీటీసీ బానోతు శారదతిరుమల్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయక లు కావటి రాజయ్య, శివరాత్రి రాజు, శాగ సురేష్, మహేందర్, నగేష్, కావటి రవి. ముప్పిడి శ్రీనివాస్, భూక్య రాజు, బక్క మల్లేష్, బానోతు నర్సింహా, శ్రీను, పరమేష్, చెరుకు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ రఘురామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మచ్చ రామారావు..



**ఖమ్మం /వైరా స్టాఫ్ రిపోర్టర్ జనవరి 5 (అక్షరంన్యూస్)**
వైరా కీ చెందిన టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ మెంబర్ మచ్చ రామారావు ఆదివారం ఖమ్మంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురామిరెడ్డి ని తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫైడ్ మాజి వైస్ చైర్మన్ బోర్రా రాజశేఖర్ తో కలిసి అందించి కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా మచ్చా రామారావు మాట్లాడుతూ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్గా నియమించినందుకు ఎంపీ రఘురామిరెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కాంగ్రెస్ నాయకులు పణితితి సైదులు, పోలా శ్రీనివాసరావు, దర్నా రాజశేఖర్ ,రేచర్ల సత్యం, జాలాది రామకృష్ణ, రంగా నరేష్ ,నాయుడు తదితరులు ఉన్నారు.

## జిల్లాకు రెండు సావిత్రి భాయి పులే ఎక్స్ లెన్స్ నేషనల్ అవార్డులు.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 5.**
జిల్లాకు రెండు సావిత్రి బాయ్ పూలే ఎక్స్ లెన్స్ నేషనల్ అవార్డులు లభించినట్లు ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.హైదారాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో జిల్లాకు చెందిన మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దండోరా ఉద్యమంలో పనిచేస్తున్న ఎం ఎస్ పి మానుకోట మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎం ఎం ఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుకలకు హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు సావిత్రి భాయి పులే ఎక్స్ లెన్స్ నేషనల్ అవార్డు ను అందించినట్లు తెలిపారు. వారు చేసిన సేవా కార్యక్రమాలు గుర్తించిన హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దైద వెంకన్న దంపతులకు,మాకు ఇంత గుర్తింపు తెచ్చిన మా ఉద్యమ గురువు ఎం ఎస్ పి జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ కు అవార్డు పొందిన వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:**
-పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజా మాజీ వెల్గటూర్ గ్రామ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి బందెల ఉదయ్ గౌడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లకుమల్ల సాయి వెల్గటూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ . హెచ్. రోడ్డు నిర్మాణంతో నరకప్రాయంగా ఆర్ అండ్ బి రహదారి ప్రయాణం..

**భారీ గుంతలతో పొంచి ఉన్న ప్రమాదం..**
**భారీ అధిక బరువు గల వాహనాలతో రోడ్లన్నీ చింద్రం..**
**సంబంధిత ఆర్ అండ్ బి , రవాణా శాఖ అధికారులు స్పందించాలని ప్రజల విజ్ఞప్తి..**
**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 5 (అక్షరంన్యూస్)**





ఖమ్మం నుంచి రాజమండ్రి వరకు నిర్మాణం చేపడుతున్న నేషనల్ హైవే రామానుజవరం గ్రామం మీదుగా వెళ్ళడం తో పరిసర గ్రామంలో ప్రజలు ఆనందంమే కాకుండా భయం పెరుగుతుంది..వివరాల్లోకి వెళ్తే ఖమ్మం నుంచి రాజమండ్రి వరకు నిర్మాణ చేపట్టనున్న నేషనల్ హైవే నిర్మాణానికి కావలసిన మట్టి ( మొరం), కంకర,ప్లేయష్ ,ఇనుము వంటి ముడి సరుకులు భారీ వాహనాలతో అధిక బరువుతో కొత్త మిట్టపల్లి నుంచి హైవే వరకు రాకపోకలు సాగిస్తుం డడంతో ఆర్ అండ్ బి రహదారి ఛిద్రం అవడంతో పాటుగా భారీ గుంతలు పడి రహదారిపై ప్రయాణిస్తున్న ప్రజలకు ప్రయాణం నిత్యం నరకప్రాయంగా మారింది.ప్రమాదాలు జరగకముందే మరమ్మత్తులు చేపట్టాలని.. కొత్తగా నిర్మాణం చేపడుతున్న రహదారి నుంచి కొత్త మిట్టపల్లి ప్రధాన రహదారికి కేవలం నాలుగు కిలోమీటర్లు ఉండటంతో రోజు పదుల సంఖ్యలో భారీ వాహనాలు రావడంతో కాంట్రాక్టర్ ప్రయాణ భారం (కిరాయి) తగ్గించుకోవడానికి ఈ మార్గం నుంచి భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నారని గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. ముఖ్యంగా మోకాలు లోతు వరకు గుంతలు ఎడి మూలమలుపులు వద్ద భారీ గుంతలు పడి ప్రమాదకర స్థాయికి చేరడంతో ప్రయాణికులు ప్రాణాలన వారి అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. తాత్కాలిక మరమ్మత్తులు..పరిమితికి మించిన లోడుతూ..గోదావరి ఖని నుంచి ప్లేయష్ పరిమితికి మించిన లోడుతో కాటా ప్రకారం కిరాయి కావడంతో భారీ వాహనాలు అధిక లోడుతో రాకపోగల సాగించడంతో రోడ్డు చింద్రం అవుతుంది..ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే రహదారికే మరమ్మత్తులు చేసే విధంగా చూడాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఎయిర్ పోర్ట్ భూ సర్వేకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన కూనంనేని**
**కార్పొరేషన్, విమానాశ్రయం ఏర్పాటు నా చిరకాల వాంఛ : కూనంనేని**
**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.05/అక్షరం న్యూస్:ం**







కొత్తగూడెం టౌన్, పాల్వంచ పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని కొన్నిగ్రామాలను కలిపి కార్పొరేషన్గా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడటంతో అందుకు కృషి చేసిన కొత్తగుడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. హుటాహుటిన హైద్రాబాద్ వెళ్లిన కూనంనేని మంత్రులతో వరుసబెట్టి అయ్యారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను కలుసుకొని పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతం అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు వల్లే సాధ్యమని గుర్తించి ఏడాదికాలంగా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఒప్పించి కార్పొరేషన్ సాధించడం జరిగిందని, ఇది కొత్తగూడెం నియోజకవర్గం మరింత అభివృద్ధి సాదించేందుకు దోహదపడుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు.కొత్తగూడెం నియోజకవర్గంలో త్వరలో విమానాశ్రయం ..గరీబీపేట కేంద్రంగా త్వరలో విమానాశ్రయం ఏర్పాటుకు జరగబోతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. విమానాశ్రయం స్థలం సర్వే చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్పోర్ట్ అథారిటీకి రూ.38 లక్షలు మంజూరు చేసిందని కూనంనేని తెలిపారు. ఎయిర్పోర్ట్ ఏర్పాటుపై ప్రేత్యక దృష్టి సారించి ఆనతికాలం ఎయిర్పోర్ట్ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో వెనుకడుగువేసేది లేదన్నారు, అనునిత్యం శ్రమించి ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు.

## ఠాగూర్ విద్యా సంస్థలోని దూర విద్యా కేంద్రాన్ని సందర్శించిన స్టేట్ కోఆర్డినేటర్..



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 5 (అక్షరంన్యూస్)**
వైరా స్థానిక క్రాంతి జూనియర్ కళాశాలలోని ఇంటర్ దూర విద్యా కేంద్రాన్ని స్టేట్ కోఆర్డినేటర్ ఆర్.జ్యోతి, డిస్టిక్ కో ఆర్డినేటర్ పాపారావు గారు, సందర్శించి విద్యార్థులకు తగిన సూచనలను ఇవ్వడం జరిగింది. చదువు మానివేసిన వారి కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇది రెగ్యూలర్ ఇంటర్ తో సమానం అని, పై చదువులకు వెళ్ళటానికి, ఉద్యోగాలలో ప్రమోషన్లకి, ఉపయోగపడుతుందని అన్నారు. దీనిని తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని పతి ఆదివారం నిర్వహించు తరగతులకు హాజరై తమ యొక్క నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. ఈ విద్యాసంస్థల్లో చదివిన పూర్వ విద్యార్థులు గత సంవత్సరం 90% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అందుబాటులో ఉన్న" క్రాంతి జూనియర్ కళాశాల" దూర విద్య కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, అసిస్టెంట్ కోఆర్డినేటర్ కృష్ణారావు, లింగారావు, మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఏర్పాటుపై వెల్లువెత్తిన ఆనందం

**సిపిఐ కార్యాలయంలో బాణాసంచా కాల్చి చిందేసిన నాయకులు, కార్యకర్తలు**
**అభివృద్ధి కాముకుడు,కార్పొరేషన్ కల సాకారం చేసుకున్న నేత ఎమ్మెల్యే కూనంనేని**
**కార్పొరేషన్ ఏర్పాటుతో అవదులులేని అభివృద్ధి సాధిస్తాం సిపిఐ జిల్లా కార్యదర్శి :ఎస్.కె సాబీర్ పాషా**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.05/అక్షరం న్యూస్:**
కొత్తగూడెం, పాల్వంచ జంట పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామాలను కలుపుతూ రాష్ట్ర ప్రభుతం కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఏజెన్సీ ప్రాంతాలకు జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం కార్పొరేషన్ గా మార్పు చెందుతుండటంతో నగరాలకు ధీటుగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది అవకాశాలు మెరుగుపడే అవకాశాలు ఏర్పడనున్నాయి. కార్పొరేషన్ ఏర్పాటుపై పట్టుబట్టి సాధించిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుకు అన్ని వర్గాల ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కార్పొరేషన్ ప్రకటన వెలువడటంతో సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం సంబరాలు జరిపారు. బాణ సంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు, స్వీట్లు పంచి సంబరాలు జరిపారు. ఈ సందర్బంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు ఎమ్మెల్యే కూనంనేని కల అని, కార్పొరేషన్ ఏర్పాటుపై ద్రుష్టి సారించిన కూనంనేని ఏడాది కాలంగా ప్రభుత్వ పెద్దలతో జరిపిన చర్చలు, సంప్రధింపులు ఫలితాన్నిచ్చాయని అన్నారు. కార్పొరేషన్ ఏర్పటు వల్ల జంటపట్టణాలు, సుజాతనగర్ మైదాన ప్రాంత గ్రామాలతోపాటు పరిసర ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, మాచర్ల శ్రీనివాస్, పొలమూరి శ్రీను, దుర్గ, ధర్మరాజు, సత్యనారాయణాచారి, రామమూర్తి, యాకుబ్, బండి రమేష్, ఖయూమ్, లక్ష్మి, అజయ్, యాంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి యువకుల జీవితాలను నాశనం

**చేస్తున్న. బెట్టింగ్ యాప్స్ ను నిషేదించాలి..**
**సోషల్ మీడియాలో ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలి...**
**ఎన్ వి రాకేష్ పి వై ఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్...**
**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 5 (అక్షరంన్యూస్)**



విద్యార్థి యువకుల జీవితాలు సర్వనాశనం చేస్తున్న ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ను నిషేధించి, సోషల్ మీడియాలో ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పి వై ఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వీ రాకేష్ ప్రభుత్వాన్ని డిమాండ్...ఆదివారం స్థానిక సింగరేణి మండల కేంద్రంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి యువకులు ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ లలో పది రూపాయల నుండి ప్రారంభమై లక్షల రూపాయలు బెట్టింగులు పెట్టి పోగొట్టుకొని అప్పుల పాలై వందలాది మంది యువకులు జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని వారన్నారు. బెట్టింగ్స్ యాప్స్ వల్ల వేలాది మంది కుటుంబాలు అప్పుల పాలై నాశనమై రోడ్ల మీద పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బెట్టింగ్ యాప్స్ వైపు యువకులను ఆకర్షించేందుకు కొంతమంది సోషల్ మీడియా వేదికగా ఇంస్టాగ్రామ్ యూట్యూబ్లో బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తూ యువకులను ఆకర్షిస్తున్నారు. ఆకర్షణకు గురైన యువకులు బెట్టింగ్ యాప్స్ లో ముందు తక్కువ అమౌంట్ పెట్టి గెలుచుకొని తర్వాత పెద్ద మొత్తంలో అమౌంట్ పెట్టడంతో అమౌంట్ రాక యువకులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారన్నారు. సోషల్ మీడియా వేదికగా చేసుకొని యూట్యూబ్ ఇన్స్టాగ్రామ్ లలో బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని. యువకుల జీవితాలను నాశనం చేస్తున్న బెట్టింగ్ యాప్స్ ను నిషేధించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాము, ప్రశాంత్ ప్రవీణ్ భరత్ హరి దేవరాజు ఉదయ్ పాల్గొన్నారు.

# ఫోర్జ్‌డ్ వీల్ ప్లాంటు-విశాఖ భూముల విక్రయంపై రూ.4000 కోట్లు!



కోల్‌కతా: ఫోర్జ్‌డ్ వీల్ ప్లాంటుతో పాటు విశాఖపట్నంలో భూముల విక్రయం ద్వారా రూ.3,000-4,000 కోట్లు సమీకరించగలమని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (సీపీఎస్‌ఈ) రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌ఐఎన్‌ఎల్-విశాఖ ఉక్కు ప్లాంటు) సీఎండీ అతుల్ భట్ అంచనా వేశారు.సామర్థ్య పెంపునకు తీసుకుంటున్న చర్యలతో ఉత్పత్తి మరింత పెరుగుతుందని, ఇందువల్ల నష్టాల నుంచి బయటపడతామని వెల్లడించారు. ఆర్‌ఐఎన్‌ఎల్ నగదీకరణ ప్రక్రియను పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ విభాగం (దీపమ్) నిర్వహించనుంది. 'రైల్వే వీల్ ప్లాంటు, విశాఖపట్నంలో సంస్థకున్న భూముల విక్రయంతో సుమారు రూ.3,000-4,000 కోట్లు వస్తాయని అంచనా వేస్తున్నాం. దీంతో రుణ భారం తగ్గించుకోవడంతో పాటు వర్కింగ్ క్యాపిటల్ పెంచుకుంటామ'ని స్టీల్ అండ్ మెటలర్జీ స్టీల్ కాంక్లేవ్ అండ్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న భట్ తెలిపారు. వీల్ ప్లాంటులో ఆర్‌ఐఎన్‌ఎల్ రూ.2,000 కోట్ల పెట్టుబడి పెట్టింది. ఈ ఫోర్జ్‌డ్ వీల్ ప్లాంటు ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో ఉంది. ఇక్కడ ఏడాదికి లక్ష ఫోర్జ్‌డ్ రైలు చక్రాలు తయారు చేసే సామర్థ్యం ఉంది. 2 లక్షల వీల్స్ ఉత్పత్తి సామర్థ్యానికి విస్తరించే అవకాశం కూడా ఉంది. భారతీయ రైల్వేలకు వీటిని సరఫరా చేస్తోంది.ఈ ఆర్థిక సంవత్సరంలో నగదీకరణ ప్రక్రియ పూర్తయితే ఆర్‌ఐఎన్‌ఎల్ ఉత్పత్తి, నిర్వహణ సామర్థ్యం పెరిగి లాభాల్లోకి వచ్చే అవకాశం ఉందని అతుల్ భట్ వివరించారు. 2022-23లో ఆర్‌ఐఎన్‌ఎల్ రూ.3,000 కోట్ల నష్టాన్ని ప్రకటించింది. సంస్థ వ్యవస్థాపక సామర్థ్యం 7.3 మిలియన్ టన్నులు కాగా, ప్రస్తుతం 5.5 మి.టన్నుల ఉత్పత్తి మాత్రమే జరుగుతోంది. అంతర్జాతీయ మాంద్యం, ఉక్కుపై ఎగుమతి సుంకం, క్యాప్టివ్ ముడి పదార్థాల కొరత వంటివి ప్రభావం చూపాయని భట్ తెలిపారు. ఓపెన్ మార్కెట్ నుంచి ముడి ఇనుప ఖనిజం టన్నుకు రూ.6,000తో కొనుగోలు చేయడంతో పాటు రూ.23,000 కోట్ల అప్పులు ఉండటం, సంస్థ నష్టాలకు కారణమని వివరించారు.

# మళ్లీ మైనస్‌లోనే టోకు ద్రవ్యోల్బణం



దిల్లీ: టోకు ధరలు వరుసగా ఏడో నెలా ప్రతిద్రవ్యోల్బణ స్థితిలోనే కొనసాగాయి. అక్టోబరులో టోకు ధరల ద్రవ్యోల్బణ సూచీ (డబ్ల్యూపీఐ) -0.52 శాతంగా నమోదైంది.ఆహార పదార్థాల ధరలు దిగిరావడం ఇందుకు కారణమైంది. ఏప్రిల్ నుంచి డబ్ల్యూపీఐ మైనస్‌లోనే నమోదవుతూ వస్తున్న సంగతి తెలిసిందే. సెప్టెంబరులో ఇది -0.26 శాతంగా ఉండగా.. కిందటేడాది అక్టోబరులో 8.67 శాతంగా నమోదైంది. 'గతేడాది అక్టోబరుతో పోలిస్తే రసాయనాలు, రసాయన ఉత్పత్తులు, విద్యుత్, జౌళి, ప్రాథమిక లోహాలు, ఆహార ఉత్పత్తులు, కాగితం, కాగితపు ఉత్పత్తులు తదితరాల ధరలు తగ్గడం వల్లే అక్టోబరులోనూ ప్రతిద్రవ్యోల్బణ స్థితి కొనసాగింద'ని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ మంగళవారం వెల్లడించింది.అక్టోబరులో ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం 2.53 శాతానికి తగ్గింది. అంతకుముందు నెలలో ఇది 3.35 శాతంగా ఉంది.కూరగాయలు, బంగాళా దుంపల ద్రవ్యోల్బణం -29.27 శాతం నుంచి -21.04 శాతానికి దిగివచ్చింది.ఉల్లిపాయల ద్రవ్యోల్బణం రేటు 62.60 శాతానికి ఎగబాకడం గమనార్హం. పప్పు ధాన్యాలు, బియ్యం ధరల్లో అధిక ద్రవ్యోల్బణ స్థితి కొనసాగింది. అక్టోబరులో ఈ రెండు ఉత్పత్తుల ద్రవ్యోల్బణం వరుసగా 19.43, 9.39 శాతంగా నమోదయ్యాయి. ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్బణం రేటు -3.35 శాతం నుంచి -2.47 శాతానికి చేరగా.. తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం రేటు -1.13 శాతంగా నమోదైంది. సెప్టెంబరులో ఇది -1.34 శాతంగా ఉంది.

# బిజినెస్

## ఇ-కామర్స్- టెలికాం ఉద్యోగాలపై యువత ఆసక్తి



దిల్లీ: ఇ-కామర్స్, టెలికమ్యూనికేషన్స్, బ్యాంకింగ్- ఆర్థిక సేవలు (బీఎఫ్ఎస్ఐ), ఐటీ రంగాల్లో ఉద్యోగాలకు తాజా ఉత్తీర్ణుల (ఫ్రెషర్లు) అధికంగా ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఓ సర్వేలో తేలింది.ఉద్యోగ జీవితపరంగా వృద్ధి అవకాశాలు అధికంగా ఉండటం, మంచి పనివాతావరణం, ఉద్యోగం- జీవితం మధ్య సమతుల్యత పాటించేందుకు వారు ఈ ఉద్యోగాల వైపు మొగ్గు చూపుతున్నట్లు వెల్లడించింది. ఉద్యోగాలు, వృత్తినిపుణుల నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్ అప్నా.కామ్ ఈ సర్వేను నిర్వహించింది. దీని ప్రకారం.. ఇ-కామర్స్ రంగాల్లోని ఉద్యోగాల కోసం దరఖాస్తులు 22 శాతం పెరిగాయి.బీఎఫ్ఎస్ఐ రంగంలో 18 శాతం పెరగ్గా, టెలికమ్యూనికేషన్, ఐటీ రంగాల్లో వరుసగా 13 శాతం, 5 శాతం మేర వృద్ధి ఉంది. మొత్తం 10,000 మంది నుంచి వివరాలు సేకరించి, రూపొందించిన ఈ సర్వే ప్రకారం..

సూరత్, జయపుర, గ్వాలియర్, భోపాల్, ఇండోర్, లఖ్‌నవూ, కాన్పూర్ లాంటి ద్వితీయ (టైర్-2), తృతీయ (టైర్-3) శ్రేణి నగరాల్లో ప్రతి 10 మందిలో ఆరుగురు ఇ-కామర్స్, బీఎఫ్ఎస్ఐ రంగాలపై అత్యంత ఆసక్తితో ఉన్నట్లు సర్వేలో తెలిపింది.ఉద్యోగ స్థిరత్వంపై భరోసా ఇచ్చే కంపెనీలకు ప్రాధాన్యమిస్తున్నట్లు 34 శాతం మంది వెల్లడించారు.మంచి పేరున్న (బ్రాండు) కంపెనీల వైపు 22 శాతం మంది మొగ్గు చూపుతున్నట్లు తేలింది.అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, రిలయన్స్ జియో లాంటి బహుళజాతి కంపెనీల ఉద్యోగాల కోసం ప్రతి 10 మందిలో 8 మంది అడుగుతున్నారు. ఉద్యోగ భద్రత, బ్రాండు, నేర్చుకునే అవకాశాలు ఉండటం ఇందుకు ప్రధాన కారణాలు. మంచి పనివాతావరణం, ఉద్యోగం- జీవితానికి మధ్య సమతుల్యత ఉండే పని ప్రదేశాలకు ప్రాధాన్యమిస్తామని 38 శాతం మంది తెలిపారు. వృత్తిపరంగా పురోగతికే కాకుండా.. ఆరోగ్యమూ ముఖ్యమేననే అభిప్రాయాన్ని వీళ్లు వ్యక్తం చేశారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## యాస చూసి నవ్వుతున్నారు..

పల్లెటూరి అమ్మాయిని. చాలా కష్టపడి ఉద్యోగంలో చేరా. కాస్త నా యాస భిన్నంగా ఉంటుంది. ఏం



మాట్లాడినా టీమ్ సభ్యులు నవ్వుతారు. మీటింగ్‌లోనూ అంతే! చెప్పే విషయం వినకుండా నా మాటల మీద జోకులేస్తుంటారు.బృంద సభ్యుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడాలన్నా.. పని సజావుగా సాగాలన్నా మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ తప్పనిసరి. అందుకే రంగమేదైనా ఈ నైపుణ్యం ఉందా అని తప్పక చూస్తారు. పని చేసే చోటే కాదు తెలియని ప్రదేశం.. నలుగురిలో కలవాలన్నా భాషే ప్రధానం కదా! కాబట్టి దాని ప్రాధాన్యం గుర్తించాల్సిందే. మాతృభాషలో పనిచేసే సౌకర్యం వేరే వాటిల్లో ఉండకపోవడం సహజమే. దీంతో తప్పులు దొర్లుతుంటాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వాళ్లు ఇలాంటి ఇబ్బందులు ఎక్కువగా ఎదుర్కొంటారు. పదం, వాక్యం పలకడంలో పొరపాటు చేస్తే ఒక్కోసారి అపార్థాలకూ దారి తీస్తుంది. అదీకాక ఇంగ్లిష్ సరిగా మాట్లాడలేని వారికి ఏమీ తెలియదనే అపోహ చాలామందిలో ఉంటుంది. దీంతో సహోద్యోగులు, క్లయింట్లు కూడా వారిని సీరియస్‌గా తీసుకోరు. పదోన్నతుల విషయంలోనూ వెనకపడిపోతారు. మీ విషయంలో జరుగుతోంది ఇదే! అలాగని కుంగిపోవొద్దు. కాస్త శ్రద్ధపెట్టండి. భాషా నైపుణ్యాలు నేర్చుకోవడం కష్టమేమీ కాదు. కొత్త యాప్ వాడటం, వంట చేయడం, వాహనాలు నడపడం.. ఇవేమీ పుట్టుకతోనే రావు కదా! నెమ్మదిగా నేర్చుకుంటాం. ఇదీ అంతే. కాకపోతే ఎక్కువ సాధన చేయాలి. కొత్తపదాలు తెలుసుకుంటూ, వాటిని ఎలా పలకాలన్నది గమనించుకుంటూ ఉండండి. భయపడుతూ కూర్చోవద్దు. సీరియస్‌గా నేర్చుకోండి. కష్టపడేతత్వానికి దాన్ని వ్యక్తపరిచే భాషానైపుణ్యాలూ తోడైతే విజయం, మీరు కోరుకున్న గుర్తింపు తప్పక దక్కుతాయి.

## తప్పు చేస్తే సారీ చెప్పండి!

అమ్మానాన్నల దగ్గర మాత్రమే సురక్షితం అని భావిస్తారు పిల్లలు. కానీ అలాంటి ప్రదేశమే గొడవలతో గందరగోళంగా మారిపోతే? చిన్ని మనసులు అభద్రతాభావానికి లోనై బంధాలు, విలువల మీద నమ్మకాన్ని కోల్పోతారు.మానసిక రుగ్మతలకు గురయ్యే ప్రమాదమూ ఉందంటున్నారు నిపుణులు...ప్రతి ఇంట్లోనూ ఏదోక సమస్య ఉంటుంది.. అభిప్రాయ భేదాలు, గొడవలూ సహజమే కానీ చిన్నారుల ముందు మీ సమస్యలను సామరస్యంగానే పరిష్కరించుకోవడం నేర్చుకోవాలి. ఈ తీరు పిల్లలు భవిష్యత్తులో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతాయి.ఆవేశంలో ఏం మాట్లాడుతున్నామో చూసుకోకుండా పరుష పదజాలం వాడుతుంటాం. అలాంటి మాటలకి తావివ్వకూడదు.శాంతంగా ఉండటానికి ప్రయత్నిస్తే ఎంతటి కఠినమైన పరిస్థితులు అయినా సామరస్యంగా సద్దుమణుగుతాయి.చిన్నారులు ఏ విషయాన్నైనా చెబితే విని నేర్చుకోరు. మనల్ని చూసే నేర్చుకుంటారు. మీరు కోపంతో మీ భాగస్వామిపై అరవడం వంటివి చేస్తే సారీ చెప్పడానికి వెనకాడొద్దు. ఇది వారికి మీరు బంధాలకి విలువ ఇస్తున్నారనే విషయాన్ని తెలియచెబుతుంది. ఇవన్నీ పిల్లల్ని మానసికంగా, శారీరకంగా దృఢంగా మారుస్తాయి.



## అందానికి..ఆరోగ్యానికి..కొబ్బరి నీళ్లు!



ప్రతిఒక్కరూ ఎంతో ఇష్టంగా తాగే కొబ్బరి నీళ్లలో అనేక పోషకాలున్న విషయం తెలిసిందే. వీటివల్ల ఆహారం త్వరగా జీర్ణమవుతుంది.అలాగే చర్మాన్ని పునరుత్తేజితం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలో- విలువైన ఔషధ గుణాలున్న కొబ్బరి నీళ్ల వల్ల అందం, ఆరోగ్య పరంగా కలిగే వివిధ ప్రయోజనాలేమిటో తెలుసుకుందాం రండి..ఆరోగ్యానికి.. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల రక్తప్రసరణ వ్యవస్థ అదుపులో ఉంటుంది. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి. అంతేకాదు.. ఇది శరీరంలోని చక్కెర స్థాయుల్ని కూడా అదుపులో ఉంచుతుంది. అధిక బరువుతో సతమతమవుతున్నారా? అయితే కొబ్బరి నీళ్లను ఆహారంలో భాగం చేసుకోండి. ఎందుకంటే దీనిలో తక్కువ మొత్తంలో కొవ్వులు ఉండటం వల్ల సులభంగా బరువు తగ్గొచ్చు. కొబ్బరి నీళ్లలో ఉండే యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాల వల్ల శరీరంలో వ్యాధినిరోధక శక్తి పెరిగి.. వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే కొబ్బరి నీళ్లలో న్యూట్రియంట్లుబీ రైబోఫ్లేవిన్, థయమిన్, నియాసిన్, పైరిడాక్సిన్ వంటి విటమిన్లు, ఫోలేట్స్ ఎక్కువ మొత్తంలో ఉంటాయి. చాలామందికి ప్రెగ్నెన్సీ సమయంలో ఆహారం త్వరగా జీర్ణం కాకపోవడం, మలబద్ధకం మొదలైన సమస్యలు ఎదురవుతాయి. వీటిని తగ్గించుకోవాలంటే కొబ్బరి నీళ్లు తాగడం మంచిది. మూత్రపిండాల సంబంధిత సమస్యతో బాధపడే వారికి కొబ్బరి నీళ్లు మంచి ఔషధం. ఎందుకంటే దీనిలో ఉండే పొటాషియం, మినరల్స్, మెగ్నీషియం వల్ల ఈ సమస్యలన్నీ తొలగిపోతాయి. కొబ్బరి నీళ్లలో అధిక మొత్తంలో ఉండే పోషకాల వల్ల శరీరానికి అధిక శక్తి అందుతుంది. తక్కువ మొత్తంలో ఉండే సోడియం, చక్కెర, ఎక్కువ మొత్తంలో ఉండే క్లోరైడ్, క్యాల్షియం, పొటాషియం వల్ల శరీరం హైడ్రేట్ అవడమే కాకుండా పునరుత్తేజితం చెందుతుంది. కండరాల తిమ్మిరి సమస్యతో బాధపడే వారు కొబ్బరి నీళ్లు తాగితే ఆ సమస్య నుంచి ఉపశమనం కలుగుతుంది. దీనికి కారణం.. కొబ్బరి నీళ్లలో అధిక మొత్తంలో ఉండే పొటాషియం. రోజూ కొబ్బరి నీళ్లు తాగడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడుతుంది. అలాగే కొబ్బరి నీళ్లలో ఉండే యాంటీఆక్సిడెంట్లు కాళ్లు, చేతుల వాపును తగ్గిస్తాయి.అందానికి.. మొటిమల నివారణకు, యవ్వనంగా కనిపించడానికి కొబ్బరి నీళ్లు చాలా ఉపయోగపడతాయి. కొబ్బరినీళ్లను ముఖంపై నేరుగా అప్లై చేసుకోవాలి. ఇలా ఒక రాత్రంతా ఉంచుకోవాలి. అలాగే చేతులకు, గోళ్లకు రాసుకున్నా మంచి ఫలితం ఉంటుంది. కొబ్బరి నీళ్లు శరీరానికి మంచి మాయిశ్చరైజర్‌గా పనిచేస్తాయి. నిర్జీవమైన చర్మానికి కొబ్బరి నీళ్ల వల్ల మెరుపు వస్తుంది. శరీరంలోని ప్రతి కణానికి సరైన మోతాదులో ఆక్సిజన్ అవసరం.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా వైఎల్ ఆర్ 9 క్యాలెండర్ ఆవిష్కరణ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 5/అక్షరంన్యూస్:కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి లో ని వైఎల్ ఆర్9నూతనసంవత్సర క్యాలెం డర్ ను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆ విష్కరించారు ఆదివారం హైదరాబాద్ లో ని ఎమ్మెల్యే స్వగృహంలో నిర్వహించిన ప్ర త్యేక కార్యక్రమంలో2025 నూతన సంవ త్సరానికి సంబంధించిన క్యాలెండర్ ను ఎ మ్మెల్యే ఆవిష్కరించారుఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూయాజమాన్యం వార్తల సేకరణలో అభివృద్ధిపథంలో దూసుకుపో తుందనిసమాజానికి ఉపయోగపడే వార్త లు ప్రసారంచేసి సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమం లో వైఎల్ ఆర్9 యాజమాన్యం ప్రశాంత్ గౌ డ్ భరత్ రామప్ప మహేష్ సంతోష్ కాంగ్రె స్ నాయకుడు తిరుపతి తదితరులు పా ల్గొన్నారు

## రామయ్యకు నివాళులు అర్పించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు...



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 5 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం బాలపేట గ్రామానికి చెందిన పులి రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం రామయ్య దశదిన కార్యక్రమం స్వగృహం బాలపేట గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు..

ఆయన వెంట బాలపేట మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జల మోహన్ రావు,మాజీ రైతు సమన్వయ సమితి డైరెక్టర్ పడాల శ్రీనివాసరావు,ఆ పార్టీ సీనియర్ నాయకులు నంద్యాల పుల్లయ్య, పులి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే ప్రత్యేకనిధులతో బోర్ వేయించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాం రెడ్డి



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 5/అ క్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండలం జంగమా యపల్లి గ్రామంలోని ఎస్సివాడలోగత కొన్ని రోజులుగానీటి సమస్యతో ఇబ్బందులు ఎ దుర్కొంటున్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారాఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీ సుకువెళ్లడంతో ఎమ్మెల్యే వెంటనేస్పందించి ప్రత్యేక నిధులతో బోరుమంజూరుచేశారు ఆదివారంమార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో బోర్ వేయిం చారుఈసందర్భంగా కాలనీవాసులు ఆనం దాన్నివ్యక్తంచేస్తూఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కె ట్ కమిటీ చైర్మన్ కృష్ణాగౌడ్ మాజీ మున్సిప ల్ చైర్మన్ కుడుములసత్యనారాయణ మా జీ జడ్పీటీసీ సామెల్ మాజీ సొసైటీ చైర్మన్ బొంద్ల సాయిలు తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుడు సం జీవ్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులుపాల్గొన్నారు

## భవన నిర్మాణ కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/జనవరి 5/అక్షరం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం భవన ని ర్మాణ కార్మికులకు ప్రవేశపెట్టిన50రకాల ఉ చిత వైద్య పరీక్షలో భాగంగా ఎల్లారెడ్డి మం డలంలోని అగ్రహారం వెంకటాపూర్ లో ఆ దివారం15 మంది కార్మికులకు వైద్య పరీక్ష లు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎల్లా రెడ్డి మండల కమిటీ అధ్యక్షుడు మార్లు సా యిబాబా గ్రామ కమిటీ నాయకులు బాల్ రాజ్ భాను గంగారం సంపత్ తదితరులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## చిరుత వేటకు జింక బలి..

**•షాక్‌లో మరో 7 జింకల మృత్యువాత**

హైదరాబాద్,జనవరి5 (అక్షరం న్యూస్: గుజరాత్‌లోని ఐక్యతా విగ్రహం సమీపంలోని జంగల్ సఫారీ పార్క్‌లోకి చొరబడ్డ ఓ చిరుత కృష్ణ జింకను మట్టుపెట్టింది. ఈ భయానక దృశ్యాలను ప్రత్యక్షంగా చూసిన మరో ఏడు జింకలు తీవ్ర షాక్‌కు గురై కన్నుమూశాయి. జనవరి 1న ఉదయం ఈ ఘటన జరిగింది. దీంతో, అసలేం జరిగిందో తెలుసుకునేందుకు స్థానిక అటవీ శాఖ దర్యాప్తునకు ఆదేశించింది .అటవీ శాఖ అధికారుల ప్రకారం, రెండు నుంచి మూడేళ్ల వయసున్న ఓ చిరుత ఉద్యానవనం కంచెను దాటుకుని లోపలికి ప్రవేశించింది. ఐక్యతా విగ్రహానికి సమీపంలో ఉన్న ఈ పార్కును సందర్శించేందుకు పర్యాటకులు అధిగసంఖ్యలో వస్తుంటారు. చుట్టూ శూల్‌పాణేశ్వర్ వన్యప్రాణి అభయారణ్యం ఉండటంతో ఈ పార్కు పచ్చదనంతో కళకళలాడుతూ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుంటుంది.

# కార్మికుడు సుందరయ్య మృతి తీరని లోటు..





### నివాళులర్పించి ఆర్థిక సాయం అందించిన వీడీసీ మాజీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, తాళ్ళ జోసెఫ్..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 5 (అక్షరంన్యూస్)

గ్రామపంచాయతీ కార్మికుడిగా ఉంటూ ప్రజలకు సేవలందించిన సుందరయ్య మృతి అన్నారుగూడెం గ్రామం అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు తాళ్ల జోసెఫ్ మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ అన్నారు. ఆదివారం కొత్తపల్లి సుందరయ్య చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారితో పాటు గ్రామపంచాయతీ కార్మి కులు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి ప్రభుత్వ పరంగా వచ్చే రాయితీలను అందే విధంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో రమేష్, కొత్తపల్లి రాములు, పంచాయతీ కార్మికులు నాగరాణి, వెంకటమ్మ, వెంకట్ రాముడు, తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణకి వైరా మిత్రమండలి ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో ఘన స్వాగతం ...





### రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణకు ఆత్మీయ అభినందన సభ...

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 5 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ అన్నారు.ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరా మిత్రమండలి ఆధ్వర్యంలో రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణకు ఆత్మీయ అభినందన సభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అభినందన సన్మాన కార్యక్రమం సందర్భంగా వైరా పట్టణంలో అయ్యప్ప స్వామి టెంపుల్ నుంచి రింగ్ రోడ్డు వరకు వైరా మిత్రమండలి ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సారధ్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు భట్టి విక్రమార్క సహకారంతో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు నిస్తోందని అన్నారు వైరా మిత్ర మండలి ఆధ్వర్యంలో రాజకీయాలకతీతంగా తనను సన్మానించటం గర్వంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆర్యవైశ్య ప్రముఖులు వనమా విశ్వేశ్వరరావు మున్సిపల్ చైర్మన్ జయపాల్ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ శీలం వెంకట నర్సిరెడ్డి కొప్పురావూరి వెంకటకృష్ణ నాయుడు వరుణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి డానియల్ సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొంతు రాంబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు వనమాచిన్ని మిట్టపల్లి కిరణ్ కొప్పురావురి శబరినాథ్ పాల్గొన్నారు.





## టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ మెంబెర్ గా ఎన్నికైన ముస్లిం మైనార్టీ నేత షేక్ ఇమామ్...

**•టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ మెంబెర్ గా ఎంపికైన షేక్ ఇమామ్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ..**

**•షేక్ ఇమామ్ కు శాలువా కప్పి సన్మానించిన ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి..**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 5 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంపు కార్యాలయంలోపార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురా%శీ% రెడ్డి సిఫారసుతో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) సభ్యులుగా 8 మందిని ఎంపిక చేశారు.ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ బలోపేతానికి కృషి చేయాలని సూచన మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎన్నో సంవత్సరాలుగా నమ్మకంగా ప్రధాన అనుచరుడిగా ఉన్న ముస్లిం మైనార్టీ నేత షేక్ ఇమామ్ ను టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ మెంబెర్ గా నియమించారు.ఈ సందర్భంగా షేక్ ఇమామ్ ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి కి పుష్పగుచుం ఇచ్చి శాలువ కప్పి ప్రత్యేక అభినందనలు తెలిపారు..అనంతరం టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ మెంబెర్ గా ఎంపికైన షేక్ ఇమామ్ కు ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి శాలువా కప్పి సన్మానించారు.





అదేవిధంగా ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి చేతుల మీద షేక్ ఇమామ్ నియామక పత్రంని అందుకున్నారు..ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నేత షేక్..ఇమామ్ భాయ్ మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ మెంబెర్ గా నాకు బాధ్యతలు అప్పగించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రఘురాం రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామపంచాయతీల కార్మికులకు వేతనల్లేక విల విల..



## నెలల తరబడి వేతనాలందక అవస్థలు

సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / జనవరి 05 /అక్షర న్యూస్

ఝరాసంగం: తెల్లవారక ముందే ఊరూరా తిరుగుతూ.. చెత్తబండి వచ్చిందమ్మా..? చెత్తను బండికెయ్యండమ్మా.. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వండమ్మ అంటూ.. పల్లెల్లో పేరుకు పోయిన ఆపరిశుభ్రతను తొలగిస్తూ పల్లెల్లో పారిశుద్ధాన్ని మెరుగు పరుస్తున్న గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు నెల నెల వేతనాలు అందక వేదనకు గురవుతున్నారు. చాలీ చాలని వేతనాలతో సంవత్సరాల తరబడి సఫాయి కార్మికులుగా సేవలందిస్తున్న వేతనాలు అందకపోవడంతో అవస్థలు పడుతున్నారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో కొన్ని మాసాలుగా ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. గ్రామ పంచాయతీలకు వేధిస్తున్న నిధుల కొరత పంచాయితీ పారిశుధ్య కార్మికులకు శాపంగా మారింది.

### కార్యదర్శులకు.. సవాలుగా మారిన ప్రత్యేక అధికారుల పాలన..!

సర్పంచుల పదవీకాలం ముగియడంతో క్రమ పంచాయతీల పాలన.."ప్రత్యేక అధికారుల"తో కొనసాగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి పంచాయతీలకు నిధుల రాక నిలిచిపోవడం, అరకొరగా పన్నుల వసూళ్లు, రిజిస్ట్రేషన్ ల ద్వారా వస్తున్న అరకొర పన్నులతో గ్రామ పంచాయతీలను నెట్టుకు వస్తున్నారు. మండలంలోని పలు గ్రామ పంచాయతీ పరిధిలో పరిశ్రమలు, చిన్నపాటి పరిశ్రమల ద్వారా మొక్కుబడిగా పన్నులను వసూళ్లు చేయడం, కొందరు అధికారులు చేతివాటాన్ని ప్రదర్శించడం గ్రామ పంచాయతీల నిర్వహణ సమస్యగా మారింది.

### రాష్ట్రంలోనే అతిపెద్ద మండలం ఝరాసంగం.!

తెలంగాణ రాష్ట్రంలోనే 39 గ్రామ పంచాయతీలు, మరో ఐదు మధిర గ్రామాలతో ఝరాసంగం మండలం అతిపెద్దది. మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా దాదాపు 140 కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రమైన ఝరాసంగం, మేడపల్లి తుమ్మలపల్లి కంబాలపల్లి కుప్ప నగర్ ఎల్గోయి నర్సాపూర్ కృష్ణాపూర్ మచునూర్ తదితర గ్రామాల్లో దాదాపు 3000/3500 కు పైగా జనాభా గలదు. ఝరాసంగం ( సోమవారము ),మచునూర్ ( ఆదివారం ),లో వారాంతపు

కూరగాయల సంత జరగనుంది. జనాభా అధికంగా ఉన్న గ్రామాల్లో పూర్తిస్థాయిలో పారిశుద్ధ కార్మికులు లేకపోవడంతో ఉన్న అరకొర పరిశుద్ధ కార్మికులతోనే నెట్టుకొస్తున్నారు. దశాబ్దాలు, సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ప్రతినెల ఇచ్చే చాలీ చాలని వేతనాలు రూ:8500/9500 సైతం సకాలంలో అందక పోవడంతో అవస్థలు పడుతున్నారు. పండగలు, పర్వదినాలకు సైతం వేతనాలు అందడం లేదని వాపోతున్నారు. కుటుంబ పోషణ పెను భారంగా మారిందని, అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నామని, ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సారించి.. పంచాయతీ పారిశుధ్య కార్మికులకు.. "వేతన.. వేదనలు" తీర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎమ్మార్పియస్ ఝరాసంగం మండల కమిటీ

**ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ పై ప్రభుత్వం నాన్చివేత ధోరణి మానుకోవాలి,**

సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / జనవరి 05 /అక్షర న్యూస్

ఎంఎస్పి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అబ్రహాం మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శనకై ప్రతి మాదిగ పల్లె నుంచి డప్పును సంకన వేసుకొని హైదరాబాద్ కు తరలి లక్షల మందితో రాష్ట్ర ప్రభుత్వం గుండెలు అదిరేలా లక్ష డప్పులు మోగించాలని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై నాన్చివేత ధోరణి మానుకొని రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ సందర్భంగా ఝరాసంగం మండలం లో అంబేద్కర్ విగ్రహం ముందు కమిటీ వెయ్యడం జరిగింది మండల అధ్యక్షులుగా మైకెల్ మాదిగ , ఉపాధ్యక్షులుగా తరుణ్, వినయ్, ప్రధాన కార్యదర్శి ధనరాజ్, హనోక్,కార్యదర్శులు గా నరేష్, జైపాల్, శ్రీనివాస్



కమిటీ సభ్యులు..శాంసన్, చిన్న, పాల్, శ్రీకాంత్, ప్రసన్న కుమార్, అభిషేక్, దాస్, సాయి, శ్రీధర్, నాని. అరుణ్, ప్రమోద్ కుమార్, నర్సి%శి%ములు, విక్రమ్, వినోద్, చరణ్,పేతురు, సునీల్. రంజిత్ దేవరాజ్, ప్రదీప్, శ్రీకాంత్, మనోజ్ కుమార్, రూబెన్, నెల్సన్ మాదిగలు ఇట్టి కార్యక్రమంలో జైరాజ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

# అందరికీ బుద్ధ వందనాలు

సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 05 /అక్షర న్యూస్

బూచి నెల్లి సారనాథ్ బుద్ధ విహార్ దగ్గర నిర్వహించిన కార్యక్రమాలు

మొదటగా సామూహిక ధ్యానం, ధ్యానం ద్వారా మనిషి ఏ విధంగా తన ఆరోగ్యాన్ని ఆయుష్షును పెంచుకోగలడో తథాగత గౌతమ బుద్ధుడు వివరించిన విధానాన్ని బుద్దిస్ట్ నాయకులు తెలపడం జరిగింది.

ఆ తర్వాత సమతా సైనిక్ దళ్ నాయకులు బుద్ధ, దమ్మ, సంఘ సంపూర్ణ వందనను చేశారు .ప్రపంచ దేశాలన్నీ అత్యుత్తమ మతంగా బౌద్ధాన్ని ఎన్నుకోవడం పట్ల బుద్దిస్ట్ సొసైటీ నాయకులు మరియు సమతా సైనిక్ దళ్ నాయకులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. బౌద్ధాన్ని గౌతమ బుద్ధుడు ప్రపంచానికి అందించిన సందేశాన్ని, సామ్రాట్ అశోక చక్రవర్తి బౌద్ధాన్ని ప్రపంచమయం చేసిన విధానాన్ని ఆ తర్వాత బౌద్ధం కనుమరుగవుతున్న క్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1956 లో బౌద్ధాన్ని స్వీకరించి పునర్జీవనం పోసిన విధానం గురించి వక్తలు బౌద్ధంపై మాట్లాడడం జరిగింది.



భవిష్యత్తులో అందరి సహాయ సహకారాలతో ఈ విహార్ను మరింత అభివృద్ధి చేసుకుందామని చర్చించడం జరిగింది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు

సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 05 /అక్షర న్యూస్

జహీరాబాద్ మండలానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదల అయిన 200,000 .00(రెండు లక్షలు) విలువ గల చెక్కులను శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ పిఎసిఎస్ చైర్మన్ మచెందర్ గార్లతో కలిసి అందజేయడం జరిగింది. అల్గోల్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి రూ.19,500/- శేకాపూర్ గ్రామానికి చెందిన పర్వీన్ బేగం రూ.60,000/-

లచ్చ నాయక్ తాండ కు చెందిన చవాన్ కావేరి రూ.60,000/- బుచినెల్లి గ్రామానికి చెందిన రవి కుమార్ రూ.33,000/- సత్వార్ గ్రామానికి చెందిన రక్షితేరూ.12,500

హోతి (బి) గ్రామానికి చెందిన రూ.15,000/- ఈ సందర్భంగా ఎమ్మెల్యే %d% మండల పార్టీ అధ్యక్షులు ,నాయకులకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు హిరు రాథోడ్ ,బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్ , మైనారిటీ అధ్యక్షులు వహీద్,పార్టీ జనరల్ సెక్రటరీ మోహన్ రెడ్డి,మాజి సర్పంచ్ లు మాణిక్ రెడ్డి,అల్గోల్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి హోతి బి




గ్రామబిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పర్వేజ్,బూచినెల్లి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు గోవింద్ రెడ్డి , నాయకులు శ్రీనివాస్ , అనిల్ ,చల్ల శ్రీనివాస్ రెడ్డి, నర్సింహ రెడ్డి ,శ్రీశైలం, అర్షద్ ,అశోక్ రెడ్డి,రమేష్ ,గుడ్డు,తదితరులు పాల్గొన్నారు......

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు...



పెద్దపల్లి జిల్లా / ముత్తారం /జనవరి 5 ( అక్షరం న్యూస్):

ముత్తారం మండలంలో పలు మృతుల కుటుంబాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. ఆదివారం మచ్చుపేట గ్రామంలో సీనియర్ నాయకుడు దుండే రాజేశం ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, మైదబండ గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు బియ్యాని రాజబాబు తండ్రి ఎల్లం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి

తెలుసుకున్నారు. మంత్రి వెంట డీసీసీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా, మాజీ సర్పంచులు తుటి రజిత రఫీ, వేల్పూరి సంపత్ రావు, సిరికొండ బక్కార్రావు, తాటిపాముల వకలారాణి శంకర్, యూత్ నాయకుడు బియ్యాని శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మంథని నుండి ఓడేడు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు...

**వెల్లడించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ...**



పెద్దపల్లి జిల్లా / ముత్తారం జనవరి 5 (అక్షరం న్యూస్ ):

మంథని నుండి ఓడేడు రహదారి నిర్మాణానికి రూ. 60 కోట్లు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం మైదాబండలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముత్తారం మండలంలోని ఓడేడు నుండి మంథని వరకు ఇబ్బందికరంగా ఉన్న ప్రధాన రహదారి నిర్మాణం పనులు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలు కాగానే ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలిపి, ఓడేడు నుంచి మంథని వరకు పూర్తిస్థాయిలో రూ. 60 కోట్లతో నిధులు మంజూరు చేపించామన్నారు. ఈ రోడ్డుకు సహకరించిన ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ముత్తారం ప్రజలందరి తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రోడ్ల నిర్మాణంలో భాగంగా ఎక్కడైతే గ్రామాలకు రోడ్లు వస్తాయో, అక్కడ మీడియంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని చెప్పారు. నాణ్యతతో కూడిన రోడ్డును నిర్మాణం చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. వారి వెంట డీసీసీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా, ఎస్ ఎస్ సి ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, యూత్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ మాజీ సర్పంచులు తూటి రజిత రఫీ, వేల్పూరు సంపత్ రావు, తాటిపాముల వకుల రాణి శంకర్, ఆకోజు అశోక్ చారి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# బీసీ కాలనీ లోని స్మశాన వాటిక లో కనీస వసతులు ఏర్పాటు చేయాలి

- బోర్ కి హ్యాండిల్ ని బిగించాలి
- స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడను నిర్మించాలి



చొప్పదండి /కరీంనగర్,జనవరి 05( అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని బీసీ కాలనీ లో గల స్మశాన వాటికలో కనీస వసతులు ఏర్పాటు చేయాలని కోరుతూ కాలనీ వాసులు శనివారం రోజున చొప్పదండి మున్సిపల్ కమీషనర్ కే. నాగరాజు కు వినతిపత్రం అందించారు. అదే విధంగా స్మశాన వాటికలో బోర్ కి హ్యాండిల్ ని బిగించాలని, స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడను నిర్మించాలని కూడా వినతిపత్రం లో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మారంపెల్లి నాగభూషణం,దండే సురేష్బా,చెటిపెల్లి శ్రీనివాస్, దూస శంకరయ్య, సామల గౌరయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు.వీరి వెంట బీఆర్ఎస్ నాయకుడు దండే కృష్ణ వున్నారు.



# త్రివిక్రమ్ శ్రీనివాస్ వల్ల నా ఆనందం కోల్పోయాను..

**నటి పూనమ్ కౌర్ సంచలన కామెంట్స్**

ఇండస్ట్రీ సమస్యలతోపాటు సామాజిక అంశాలపై ఎప్పటికప్పుడు తనదైన శైలిలో స్పందిస్తుంటుంది నటి పూనమ్ కౌర్ (%ూశీశీఋఎ ఋబతీ%). ఏదో ఒక ట్వీట్‌తో వార్తల్లో నిలుస్తుండే ఈ భామ తాజాగా ఎక్స్‌లో చేసిన పోస్ట్ హాట్ టాపిక్‌గా మారింది. త్రివిక్రమ్ (%ు తీఱజఱఅఎ్ఋఎ ూతీఱఅఱఙుం%)పై చాలా కాలం క్రితమే ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అతని కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నా. త్రివిక్రమ్ వల్ల నా జీవితంలో ఆనందం కోల్పోయాను. ఇప్పటివరకు త్రివిక్రమ్‌ను ఎవరూ ప్రశ్నించలేదు. త్రివిక్రమ్‌కు పెద్దల సపోర్ట్ ఉందని ట్వీ చేసింది పూనమ్ కౌర్ .

అయితే దీనిపై మా అసోసియేషన్ స్పందించింది. మా అసోసియేషన్ కోశాధికారి శివబాలాజీ (%ూష్ట్రఱఙు ఋశ్రీఋ-యఱ%)మాట్లాడుతూ.. మాకు పూనమ్‌కౌర్ నుంచి ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నాడు. ట్వీట్ చేయడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. మా అసోసియేషన్, కోర్టును ఆశ్రయిస్తే పూనంకౌర్‌కు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశాడు శివబాలాజీ. మరి ఈ వ్యవహారం ఎలాంటి మలుపులు తిరుగుతుందనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

మహిళలెవరికీ సమస్య ఉండదు..పూనమ్ కౌర్ సీఎంతో సమావేశానికి మహిళలెవరూ కూడా ముఖ్యమైన వ్యక్తులుగా పరిగణించబడలేదంటూ ఇటీవలే ఓ ట్వీట్ చేసి వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. మహిళలకు ఎలాంటి సమస్యలుండవు. వ్యాపార సంబంధ విషయాలు, హీరోకు సమస్యలు వచ్చినప్పుడు మాత్రం పరిశ్రమ నిలబడుతుంది. కానీ మహిళలెవరికీ సమస్య ఉండదు.. అంటూ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించింది పూనమ్ కౌర్. ఈ కామెంట్స్ సినీ, రాజకీయ వర్గాల్లో చర్చయాంశంగా మారాయి.



# సినిమాల్లో వక్రీకరణలపై నేనే సిగ్గుపడుతున్నా..

**హాట్‌టాపిక్‌గా అనంత్ శ్రీరామ్ కామెంట్స్**

అమరావతి పరిధిలోని కేసరపల్లిలో హైందవ శంఖారావం బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో ప్రముఖ సినీ గేయ రచయిత అనంత్ శ్రీరామ్ (%ూఋఎత్ష్ట్రు ూతీఱఅతీఋఎ%) చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. సినిమాల్లో హైందవ ధర్మంపై దాడి జరుగుతోంది. సినిమాల్లో మన పురాణాలను వక్రీకరిస్తున్నారు. హైందవ ధర్మ హననం జరుగుతుందని అనంత్ శ్రీరామ్ అన్నారు.

కొందరు అన్యమతస్తుల ప్రవర్తన ఇబ్బంది పెడుతుందని అనంత్ శ్రీరామ్ పేర్కొన్నారు. కల్కి 2898 ఏడీ చిత్రంలో కర్ణుడి పాత్రను హైలెట్ చేశారు. కర్ణుడిని శూరుడు అంటే ఎవరు ఒప్పుకుంటారు. ఇలాంటి వక్రీకరణలు చూసి నేనే సిగ్గుపడుతున్నా. తప్పును తప్పు అని చెప్పాల్సిందేనన్నారు అనంత్ శ్రీరామ్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## ఆఖరి మ్యాచ్‌లో హైదరాబాద్ గెలుపు

విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా ఆదివారం అరుణాచల్ ప్రదేశ్ జట్టుతో జరిగిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ 8 వికెట్లతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన అరుణాచల్.. స్పిన్నర్లు తనయ్ త్యాగరాజన్ (5/32), అనికేత్ రెడ్డి (4/14) ధాటికి 28.3 ఓవర్లలో 96 పరుగులకే ఆలౌటైంది. ఛేదనలో హైదరాబాద్ టీ20 తరహాలో ఆడి 12 ఓవర్లలోనే 100/2 స్కోరు చేసి నెగ్గింది. ఇక, గ్రూప్-సిలోని హైదరాబాద్ 16 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచి ఈ టోర్నీ నుంచి నిష్క్రమించింది.

# చిత్రోదయం

# హాట్ లుక్‌లో పొలిమేర నటి కామాక్షి భాస్కర్ల..





**ట్రెండింగ్‌లో స్టిల్స్**

పొలిమేర ఫ్రాంఛైజీతో నటిగా సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది హైదరాబాదీ ముద్దుగుమ్మ కామాక్షి భాస్కర్ల. ఈ భామ విరూపాక్ష, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో మంచి పాపులారిటీ సంపాదించుకుంది. పొలిమేర ఫ్రాంఛైజీతో నటిగా సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది హైదరాబాదీ ముద్దుగుమ్మ కామాక్షి భాస్కర్ల ఈ భామ విరూపాక్ష, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో మంచి పాపులారిటీ సంపాదించుకుంది.

'సైతాన్' వెబ్‌సిరీస్‌లో బోల్డ్‌గా నటించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన ఈ భామ బోల్డ్ క్యారెక్టర్లు చేయడానికి రెడీ. అమాయక పాత్ర అయినా, బోల్డ్ క్యారెక్టర్ అయినా నటికి ఒకటేనని.. కథానుగుణంగా పాత్ర ఉంటుందంటూ దర్శకనిర్మాతల దృష్టిని తనవైపునకు తిప్పుకుంటోంది.

పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలు చేస్తూ నటిగా తనను తాను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్న ఈ భామ తాజాగా హాట్ లుక్‌లో కనిపిస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. మోడ్రన్ వేర్‌లో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి.

## షాహిద్ కపూర్ 'దేవా' టీజర్ రిలీజ్

బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం దేవా(%ణవఙు వీశీజఱవ%). బిగ్ బీ అమితాబ్ బచ్చన్ దేవా సినిమాను ప్రేరణగా తీసుకుని ఈ చిత్రం రూపొందుతుండగా.. మలయాళ దర్శకుడు రోషన్ ఆండ్రోస్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.

పూజ హెగ్డే, పావేల్ గులాటి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 31న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. టీజర్ చూస్తుంటే.. షాహిద్ రూత్‌లెస్ పోలీస్‌గా అలరించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ టీజర్‌ను మీరు చూసేయండి.




# సీట్లకు అతుక్కుపోయేలా చేసేది అదే..

**సీట్లకు అతుక్కుపోయేలా చేసేది అదే.. గేమ్ ఛేంజర్ డైరెక్టర్ శంకర్ కామెంట్స్ వైరల్**

**శంకర్** దర్శకత్వంలో గ్లోబల్ స్టార్ రాంచరణ్ (%=ఋఎ జష్ట్రుతీుఅ%) టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ గేమ్‌ఛేంజర్ (%+ఋఎవ జష్ట్రుఅస్త్రవతీ%). బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. గేమ్ ఛేంజర్ జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన గేమ్ ఛేంజర్ ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో శంకర్ మాట్లాడిన మాటలు అందరిలో క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి.

ఫైనల్‌గా ప్రేక్షకులను సీట్లకు అతుక్కునిపోయేలా చేసే శక్తి కంటెంట్‌కు మాత్రమే ఉంటుంది. సినిమాలో కథ లేకపోతే ఎలివేషన్‌తో ఎలాంటి ఉపయోగం ఉండదు. సినిమా విషయానికొస్తే మంచి కథను ఏదీ బీట్ చేయలేదు.. చెడ్డ కంటెంట్‌ను ఏదీ సపోర్ట్ చేయదు. నేను పలు ప్రాంతాల్లో ముధల్వన్ (ఒకేఒక్కడు) పాటలను షూట్ చేసినప్పటికీ.. కేవలం కంటెంట్ మాత్రమే టాప్ ప్లేస్‌ను ఆక్రమించిందంటూ ఓ ఉదాహరణ చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.




ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

**మా పార్టీ సేవ చేయడానికే కానీ సంపాదించడానికి కాదు..**

కడుపునిండా వంద ముద్దలు తిన్న ఏనుగు ఒక ముద్ద వదిలిపెడితే పెద్దగా దానికొచ్చే నష్టమేం లేదు. కానీ అది లక్ష చీమలకు ఆహారం నేను మిమ్మల్ని అడిగేది కూడా కేవలం ఆ ఒక్క ముద్ద మాత్రమే.. మా పార్టీ సేవ చేయడానికే కానీ సంపాదించడానికి కాదంటూ ట్రైలర్‌లో వచ్చే డైలాగ్స్ అందరినీ ఆలోచింపజేసేలా సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి.

## అకీరా నందన్ సినీ ఎంట్రీ.. రేణు దేశాయ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్( మాజీ భార్య రేణు దేశాయ్ గురించి పరిచయం అక్కర్లేదు. హీరోయిన్‌గా పలు సినిమాల్లో నటించిన ఆమె గత కొద్ది రోజుల నుంచి ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది. చివరగా 2023లో రవితేజ 'టైగర్ నాగేశ్వరరావు'(%ుఱస్త్రవతీ చీఋస్త్రవంఋతీఋ ఋశీ%) మూవీలో కనిపించింది. ఇక అప్పటి నుంచి తన ఇద్దరు పిల్లలు ఆద్య, అకీరాలను చూసుకుంటుంది. అలాగే సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ పలు పోస్టులు పెడుతోంది. కుటుంబంతో కలిసి ఇటీవల రేణు దేశాయ్ ఆధ్యాత్మిక యాత్రలో బిజీగా ఉంది. ఇదిలా ఉంటే.. తాజాగా, విజయవాడలో ఓ ఈవెంట్‌లో పాల్గొన్న రేణు దేశాయ్, అకీరా సినీ ఎంట్రీపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. "ఈ సమయం కోసం నేను కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఒక తల్లిగా మీ అందరికంటే ఎక్కువగా నాకే ఆసక్తి ఉంటుంది. అతను



ఎప్పుడు ఓకే అంటే అప్పుడే. అకీరా నందన్ ఇష్టంతోనే సినిమాల్లోకి రావాలి కానీ నేను బలవంతం చేయను. అంత వరకు అందరూ వెయిట్ చేయండి" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం రేణు దేశాయ్ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక ఈ విషయం తెలుసుకున్న పవన్ అభిమానులు నిరాశ చెందుతున్నారు.

## అతను నన్ను లైంగికంగా వేధిస్తున్నాడు : హనీరోజ్ సంచలన వ్యాఖ్యలు

మలయాళ ముద్దుగుమ్మ హనీరోజ్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ సంచలనం రేపుతోంది. తనను ఓ వ్యక్తి సెక్సువల్ హెరాస్మెంట్( %ూవఞఋశ్రీ ఋతీుంఎవత్%) చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తూ హనీ ఆ పోస్ట్ పెట్టింది. గతంలో ఓ వ్యాపారవేత్త నిర్వహించిన ఈవెంట్ కు తాను హాజరయ్యానని.. అప్పటి నుంచి అతను తన వెంట పడుతున్నాడని పేర్కొంది. సోషల్ మీడియాలో తన పరువుకు భంగం కలిగేలా ప్రవర్తిస్తున్నాడని, తాను ఎక్కడికి వెళితే అక్కడ ఆ వ్యక్తి ప్రత్యక్షం అవుతున్నాడని తెలిపింది. అతడిపై చట్టపరంగా పోరాడతానని చెప్పుకొచ్చింది ఈ మలయాళ ముద్దుగుమ్మ. కాగా హనీ రోజ్ పెట్టిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవడమే కాకుండా, ఇండస్ట్రీని షేక్ చేస్తోంది.

# బాక్సాఫీసును షేక్ చేస్తున్న 'మార్కో' మూవీ..


**ఇప్పటి వరకు ఎన్ని కోట్లు రాబట్టిందంటే?**




టాలెంటెడ్ యాక్టర్ ఉన్ని ముకుందన్ ఇటీవల 'మార్కో'( %మీుతీఎశీ%) మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. హనీఫ్ అదేని(%ఖుఅఆట ూఎవఅఱ%) దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ఇషాన్ శౌలత్(%×ంష్ట్రుఅ ూష్ట్రుబశ్రీఫ్%), అభిమన్యు ఎస్ థిలకన్, యుక్తి తరేజా, కబీర్ దుహన్ సింగ్(%ఖుఎఱతీ ఇబష్ట్రుఅ ూఱఅస్త్రష్ట్ర%), సిద్దిఖీ కీలక పాత్రల్లో నటించారు.
అయితే ఈ సినిమా తెలుగు, తమిళ, హిందీ, కన్నడ భాషల్లో విడుదలై పాజిటిక్ టాక్‌ను సొంతం చేసుకుంది. అంతేకాకుండా భారీ కలెక్షన్లు రాబడుతూ దూసుకుపోతుంది. తాజాగా, 'మార్కో' మూవీ 100 కోట్ల క్లబ్‌లోకి చేరిపోయింది. ఈ విషయాన్ని తెలుపుతూ మేకర్స్ ఉన్ని ముకుందన్ వైల్డ్ పోస్టర్(%ఔఅశ్రీఎూశీర్‌వతీ%)ను షేర్ చేశారు.

# ఓటీటీలో టాప్ ట్రెండింగ్‌లోకి వచ్చేసిన తెలుగు సినిమా..

**ఎందులో చూడొచ్చంటే?**



అంజన్ రామచంద్ర, శ్రావణి రెడ్డి హీరో హీరోయిన్లుగా నటించిన లేటెస్ట్ మూవీ 'లవ్ రెడ్డి'. దీనిని కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా, స్వచ్ఛమైన ప్రేమకథగా స్మరన్ రెడ్డి(%ూఎఖుతీఖుఅ =వఎఎవ%) తెరకెక్కించారు. గీతాన్స్ ప్రొడక్షన్స్, సెహెరి స్టూడియో, ఎమ్జీఆర్ ఫిలిమ్స్ బ్యానర్స్‌పై సునంద బి.రెడ్డి, హేమలత రెడ్డి, రవీందర్, మదన్ గోపాల్ రెడ్డి(%మీఖుఖుఅ +శీజుఖుశ్రీ =వఎఎవ%), నాగరాజ్ బీరప్ప, ప్రభంజన్ రెడ్డి, నవీన్ రెడ్డి నిర్మించారు. అయితే గతేడాది అక్టోబర్ 18న రిలీజ్ అయి సూపర్ హిట్ టాక్‌ను తెచ్చుకుంది. ఇక డిసెంబర్ చివరి వారంలో ఓటీటీలోకి వచ్చింది. ఇప్పుడు అమెజాన్ ప్రైమ్ వీడియో(%ూఎఖుఓశీఅ ూతీఱఎవ ఎఱఎవశీ%)లోనూ సూపర్ హిట్ టాక్‌తో దూసుకుపోతూ నేషనల్ వైడ్‌గా ట్రెండ్ అవుతోంది.

## ముక్కోటికి ఉత్తర ద్వార దర్శనం పవిత్రం

తిరుమల,జనవరి5 (అక్షరం న్యూస్)

ఈ ఏడాది ముక్కోటి ఏకాదశి జనవరి 10న వచ్చింది. ఆరోజున దాదాపు ప్రతి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేస్తారు. అంతే కాదు దగ్గరలో పుణ్య నదులు ఉంటే వాటిలో స్నానమాచరిస్తారు. అలా చేస్తే కోటి పుణ్యాల ఫలం దక్కుతుందని పురాణాలు చెబుతున్నాయి. సూర్య భగవానుడు ఉత్తరాయణ పుణ్య కాలానికి ముందు వచ్చే ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారని పండితులు చెబుతున్నారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించిన తరువాత మకర సంక్రమణం మధ్యలో ముక్కోటి ఏకాదశి వస్తుంది. దీనినే వైకుంఠ ఏకాదశి అని కూడా అంటారు. ఆ రోజున అంటే జనవరి 10 వ తేదీన వైష్ణవ సంబంధ ఆలయాల్లో తెల్లవారుజామునే ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకుంటారు. ముక్కోటి ఏకాదశి రోజున న వేకువజామునే లేచి, తలారా స్నానం చేసి.. ఉత్తర ద్వారం గుండా వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం సాంప్రదాయంగా వస్తోంది. హిందువులు ఆధ్యాత్మికమైన విషయాల్లో చాలా శ్రద్ధ చూపుతారు. పండుగలకు.. విశేషమైన రోజులలో ప్రత్యేకమైన పూజలు నిర్వహిస్తారు. ఇక ఏకాదశి రోజుల్లో విష్ణు సంబంధమైన ఆలయాలను సందర్శిస్తారు. ఇక ముక్కోటి ఏకాదశి అంటే వేరే చెప్పనక్కరలేదు. పురాణాల ప్రకారం మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి వచ్చి భక్తుల కోర్కెలను తీరుస్తారు. అందుకే ఈ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏరాదశులతో సమానమని పండితులు చెబుతారు. క్షీర సముద్రాన్ని మథించేటప్పుడు .. ఈ రోజునే హాలాహలం.. అమృతం పుట్టాయ ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా తెలుస్తుంది. పరమేశ్వరుడు.. హాలాహలం మింగి కంఠం దగ్గర ఉంచుకోగా... అమృతాన్ని దేవతలు అందరూ పంచుకున్నారు. అప్పటి నుంచి పరమేశ్వరుడి నీలకంఠేశ్వరుడు అని కూడా పిలవడం మొదలు పెట్టారు. విష్ణు పురాణం .. ప్రకారం.. మహా విష్ణువు ఆ రోజున వైకుంఠ ద్వారాలను తెరిచాడని పండితులు చెబుతున్నారు. ఇద్దరు రాక్షసులు.. మహా విష్ణువును దర్శించుకొనేందుకు ఎంతో కాలంగా ఆ ద్వారాల దగ్గర వేచి యున్నారట. ఆ రాక్షసులు పూర్వ జన్మలో చేసిన పాపాల వలన రాక్షసులుగా జన్మించారు. ఆ రాక్షసులు తమ పాపాలను నివృత్తి చేసి.. వైకుంఠ ప్రవేశం కల్పించాలని విష్ణుమూర్తిని కోరారు. అప్పుడు పుష్యమాసం ఏకాదశి రోజున వైకుంఠ ద్వారం తెరిచి.. వారికి ముక్తిని ప్రసాదించాడట. అందుకే ముక్కోటి ఏకాదశి రోజున వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు.

# రోహిత్-కోహ్లీని బలిచేస్తున్నారు..


### గంభీర్ తప్పులు కనిపించట్లేదా..

టీమిండియా రాత మారలేదు. మళ్లీ పరాజయమే మనల్ని పలకరించింది. ఓటమి పలకరించిందని అనడం కంటే మన జట్టే ఫెయిల్యూర్‌ను హగ్ చేసుకుందని అనాలేమో! అంత చెత్తగా ఆడింది టీమిండియా.

టీమిండియా రాత మారలేదు. మళ్లీ పరాజయమే మనల్ని పలకరించింది. ఓటమి పలకరించిందని అనడం కంటే మన జట్టే ఫెయిల్యూర్‌ను హగ్ చేసుకుందని అనాలేమో! అంత చెత్తగా ఆడింది టీమిండియా. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 1-0తో గొప్పగా ఆరంభించిన మెన్ ఇన్ బ్లూ.. ఆఖరుకు వచ్చేసరికి 1-3తో ట్రోఫీని ఆస్ట్రేలియాకు అప్పగించింది. సిరీస్ ఆరంభంలో అన్నింటా బలంగా కనిపించిన జట్టు కాస్తా ఒక్కో మ్యాచ్ గడుస్తున్న కొద్దీ తేలిపోవడం స్టార్ట్ అయింది. బ్యాటింగ్‌లో దారుణమైన వైఫల్యంతో అవమానకర ఓటములు కొనితెచ్చుకుంది. దీంతో భారత్‌పై అన్ని వైపుల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ తరుణంలో లెజెండ్ సునీల్ గవాస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తప్పించుకోవాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నాడు.

### బాధ్యత తీసుకోవాల్సిందే!

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఆటగాళ్లు చెత్తాటతో తీవ్రంగా నిరాశపర్చారని అన్నాడు గవాస్కర్. ముఖ్యంగా




బ్యాటింగ్ విభాగం కొలాప్స్ జట్టును అగాథంలోకి నెట్టేసిందన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుబ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ ఫెయిల్యూర్ టీమ్‌ను కోలుకోలేని విధంగా దెబ్బతీసిందన్నాడు. అయితే ఈ ఓటములకు ప్లేయర్లను మాత్రమే బద్నాం చేయడం సరికాదన్నాడు. దీనికి భారత టీమ్ మేనేజ్‌మెంట్, గౌతం గంభీర్ నేతృత్వంలోని కోచింగ్ స్టాఫ్ కూడా బాధ్యత తీసుకోవాలని చురకలు అంటించాడు. బ్యాటర్లు వరుసబెట్టి ఫెయిల్ అవుతుంటే కోచ్‌లు ఏం చేస్తున్నారని మండిపడ్డాడు. బ్యాటింగ్ కోచ్ అసలు ఏం చేస్తున్నాడో అర్థం కావట్లేదని దుయ్యబట్టాడు.

### కోచ్‌ల తప్పు లేదా?

'గత కొన్ని మ్యాచుల నుంచి టీమిండియా బ్యాటింగ్ ఫెయిల్యూర్ కొనసాగుతోంది. న్యూజిలాండ్‌తో టెస్టులో 45 పరుగులకే జట్టు ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా సిరీస్‌లోనూ భారత బ్యాటింగ్ విభాగం పూర్తిగా తడబడుతూ వచ్చింది. మన టీమ్ బ్యాటింగ్‌లో దమ్ము లేదు. అందుకే బ్యాటింగ్ కోచ్‌ను ప్రశ్నించాల్సిన టైమ్ వచ్చింది. భారత బ్యాటర్లలో ఇంప్రూవ్‌మెంట్ ఎందుకు కనిపించడం లేదు? బ్యాటర్లు పదే పదే ఫెయిల్ అవుతుంటే కోచింగ్ స్టాఫ్ ఏం చేస్తున్నట్లు? వాళ్ల తప్పుల్ని, టెక్నిక్‌ను సరిదిద్దాలి కదా? రాబోయే సిరీస్‌ల్లో ఏయే ఆటగాళ్లను తీసేయాలనే చర్చతో పాటు కోచింగ్ స్టాఫ్‌లో ఎవర్ని తొలగించాలో కూడా ఆలోచించడం మంచిది' అని గవాస్కర్ స్పష్టం చేశాడు. ఇంగ్లండ్‌తో 5 టెస్టుల సిరీస్ కల్లా దీనిపై ఏదో ఒక నిర్ణయం తీసుకోవడం బెటర్ అని పేర్కొన్నాడు. త్రో డౌన్స్‌తో బ్యాటర్లు మెరుగవ్వరని.. టెక్నిక్‌ను ఇంప్రూవ్ చేస్తే తప్ప రిజల్ట్ మారదన్నాడు.

## జట్టులో చోటుకు కోహ్లీ అర్హుడు కాదు

విరాట్ కోహ్లీ తీరుపై మాజీ పేసర్ ఇర్ఫాన్ పఠాన్ విరుచుకుపడ్డాడు. బ్యాటింగ్‌లో పదేపదే అదే తప్పు చేస్తుండడాన్ని దుయ్యబట్టాడు. తప్పులను అధిగమించేందుకు ఏ మాత్రం ప్రయత్నం చేయని కోహ్లీ..అసలు భారత



జట్టులో చోటుకు అర్హుడే కాదని కుండబద్దలు కొట్టాడు. మనకు జట్టు సంస్కృతి కావాలే తప్ప సూపర్ స్టార్‌డమ్ కాదని చెప్పాడు.

# సిడ్నీ సమరం రసవత్తరం!

- ఉత్కంఠగా ఐదో టెస్ట్
- పంత్ దూకుడు • బోలాండ్ నిప్పులు
- భారత్ రెండో ఇన్నింగ్స్ 141/6
- ప్రస్తుత ఆధిక్యం 145
- ఆసీస్ తొలి ఇన్నింగ్స్181 ఆలౌట్

ఒకవైపు డాషింగ్ బ్యాటర్ రిషభ్ పంత్ (33 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 61) ధనాధన్ అర్ధ శతకంతో సత్తా చాటితే.. మరోవైపు బోలాండ్ (4/42) నిప్పులు చెరిగే బౌలింగ్‌తో టాపార్డర్‌ను దెబ్బ కొట్టాడు. ఫలితంగా ఆఖరిదైన ఐదో టెస్ట్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. నాలుగు పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన భారత్ శనివారం ఆట ముగిసేసరికి 141/6 స్కోరు చేసింది. జడేజా (8), వాషింగ్టన్ సుందర్ (6) క్రీజులో ఉన్నారు. యశస్వి జైస్వాల్ (22), రాహుల్ (13), గిల్ (13), కోహ్లీ (6) పెవిలియన్ చేరారు. మొత్తంగా టీమిండియా 145 పరుగుల ఆధిక్యంలో ఉంది. కెప్టెన్ బుమ్రా ఫిట్‌నెస్‌పై ఆందోళన నెలకొన్న నేపథ్యంలో.. భారత్ వీలైనన్ని ఎక్కువ పరుగులు సాధిస్తేనే విజయావకాశాలు మెరుగుపడతాయి. ఇక జట్టుకు గెలవగలిగే స్కోరును అందించే బాధ్యత జడ్డూ-సుందర్ జోడీపైనే. ఇక, ఆటకు రెండోరోజు ఓవర్‌నైట్ స్కోరు 9/1తో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన ఆస్ట్రేలియా 181 పరుగుల ఆలౌటైంది. వెబ్‌స్టర్ (57), స్మిత్ (33) రాణించారు. ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్ చెరో 3 వికెట్లు పడగొట్టగా.. బుమ్రా, నితీశ్ రెండేసి వికెట్లు తీశారు. కాగా, వెన్నునొప్పితో బుమ్రా మైదానం వీడడంతో కోహ్లీ తాత్కాలికంగా సారథ్య బాధ్యతలు చేపట్టాడు. ఈ సమయంలో కృష్ణ, నితీశ్.. బుమ్రా లేని లోటు కనిపించకుండా చేయడంతోపాటు 4 పరుగుల ఆధిక్యాన్ని



అందించి జట్టు నైతిక స్థైర్యాన్ని పెంచారు. మొత్తంగా రెండో రోజు ఆటలో 314 పరుగులు నమోదవగా.. 15 వికెట్లు నేలకూలాయి. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 185 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

బుమ్రా లేకపోయినా.: తొలి రెండు సెషన్లపాటు బ్యాటింగ్ చేసిన ఆసీసకు ఆధిక్యం దక్కకుండా భారత బౌలర్లు సమర్థంగానే నిలువరించారు. ఆరంభంలోనే లబుషేన్ (2)ను క్యాచవుట్ చేసిన బుమ్రా ఆసీస్ పతకానికి నాంది పలికాడు. మరోవైపు పిచ్ నుంచి స్వింగ్ లభించడంతో సిరాజ్ ఒక్కసారిగా ఆసీస్ బ్యాటర్లను భయపెట్టాడు. 12వ ఓవర్‌లో ఓపెనర్ కాన్‌స్టాస (23), హెడ్ (4)ను అవుట్ చేసి షాకిచ్చాడు. 39/4తో జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు స్మిత్, వెబ్‌స్టర్ ఐదో వికెట్ 57 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొనే ప్రయత్నం చేశారు. అయితే, లంచ్‌కు ముందు స్మిత్‌ను కృష్ణ క్యాచవుట్ చేయడంతో ఆసీస్ 101/5తో నిలిచింది. అలెక్స్ క్యారీ (21), వెబ్‌స్టర్ వేగంగా ఆడే ప్రయత్నం చేశారు. కానీ, వీరిద్దరినీ కూడా వెనక్కుపంపిన కృష్ణ ఆసీసకు పగ్గాలేశాడు. కమిన్స్ (10), స్టార్క్ (1)ను నితీశ్ పెవిలియన్ చేర్చగా.. బోలాండ్ (9)ను బౌల్డ్ చేసిన సిరాజ్ కంగారూల ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

టాప్ తడబాటు..: చివరి సెషన్‌లో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన భారత జట్టుకు పంత్ ఆటే హైలైట్. ఓపెనర్లు జైస్వాల్, రాహుల్ తొలి వికెట్‌కు 42 పరుగుల భాగస్వామ్యంతో దూకుడైన ఆరంభాన్నిచ్చారు. అయితే, 5 పరుగుల తేడాతో వీరిద్దరినీ బోలాండ్ బౌల్డ్ చేయడంతో టీమిండియా తడబడింది. బోలాండ్ బౌలింగ్‌లో కోహ్లీ ఆఫ్‌స్టంపపై పడిన బంతిని ఆడి స్లిప్‌లో స్మిత్‌కు క్యాచ్ ఇచ్చాడు. విరాట్ ఇలా అవుటవడం వరుసగా ఎనిమిదోసారి. క్రీజులో కుదురుకొంటున్న గిల్‌ను వెబ్‌స్టర్ వెనక్కిపంపాడు. 78/4తో టాపార్డర్‌ను కోల్పోయి ఇబ్బందుల్లోపడ్డ సమయంలో క్రీజులోకి వచ్చిన రిషభ్ పంత్ టీ20 తరహా ఆటతో స్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్స్‌గా మలచి వావ్ అనిపించాడు. తన సహజ శైలిలో విరుచుకుపడ్డ రిషభ్.. ఆసీస్ బౌలర్లను ఆత్మరక్షణలోకి నెట్టాడు. వెబ్‌స్టర్ బౌలింగ్‌లో మూడు వరుస బౌండ్రీలతో జోష్ నింపిన పంత్.. స్టార్క్ బౌలింగ్‌లో సిక్స్‌తో అర్ధ శతకం పూర్తి చేసుకొన్నాడు. ఆ వెంటనే మరో సిక్స్ బాదాడు. అయితే, కమిన్స్ బౌలింగ్‌లో దూరంగా వెళ్లే బంతిని వెంటాడి అవుటయ్యాడు. నితీశ్ (4) మరోసారి నిరాశపర్చాడు.

### 148 ఏళ్లలో ఒకే ఒక్కడు

ఆసీస్ గడ్డపై వేగవంతమైన అర్ధ శతకం చేసిన విదేశీ బ్యాటర్‌గా రిషభ్ పంత్ చరిత్ర సృష్టించాడు. దూకుడుగా ఆడిన పంత్ 29 బంతుల్లోనే ఫిఫ్టీ మార్క్ చేరుకొన్నాడు. ఈ క్రమంలో 148 ఏళ్ల ఆసీస్ టెస్ట్ చరిత్రలో ఇక్కడ 30 బంతుల్లోపే హాఫ్ సెంచరీ చేసిన పర్యాటక జట్టు ఆటగాడిగా నిలిచాడు. గతంలో ఇంగ్లండ్ మాజీ ఆటగాడు జాన్ బ్రౌన్ (1895), విండీస్ మాజీ క్రికెటర్ రాయ్ ఫ్రెడిరిక్ (1975) 33 బంతుల్లోనే చేసిన అర్ధ సెంచరీ రికార్డులను పంత్ బద్దలుకొట్టాడు. టెస్టుల్లో వేగవంతమైన ఫిఫ్టీ చేసిన రెండో భారత బ్యాటర్‌గానూ నిలిచాడు.

## జర్నలిస్టులకు అండగా ఉంటాం

**- మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి..**

కరీంనగర్, తిమ్మాపూర్ జనవరి 05 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం ఎల్ఎండిలోని తాపాల లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మండపంలో తిమ్మాపూర్ మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యుల పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని పాత్రికేయులు ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరవగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి, పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.అనంతరం ఇటీవల కాలం చేసిన సీనియర్ జర్నలిస్ట్ దూసేటి మహేందర్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి ఎమ్మెల్యేతో పాటు మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ..ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉండే జర్నలిస్టులకు ఎన్నో సమస్యలు ఉన్నాయని,గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు.గతంలో కొన్ని పత్రికలు విలేకరులకు ఎంతో కొంత వేతనం ఇస్తుండగా ప్రస్తుతం అవి కూడా ఇవ్వడం లేదన్నారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు నిధులు సైతం నిధులు మంజూరు చేసి ప్రజాహితం కోరే పాత్రికేయులకు కాంగ్రెస్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బత్తుల రాకేష్ (సాక్షి), ప్రధాన కార్యదర్శి బొట్టు శ్రీనివాస్ (టీవీ5, శ్వేతన్యూస్), ఉపాధ్యక్షులు నాగెల్లి ఆంజనేయులు (హెచ్ఎంటీవీ, మైత్రి), ఎండీ రహీం (బిగ్ టీవీ), గౌరవ అధ్యక్షుడు ముస్కు లక్ష్మారెడ్డి(మహాన్యూస్), జిల్లా ఈసీ మెంబర్ సిరిసిల్ల అనిల్(ప్రైమ్ 9), సలహా దారు వేల్పుల రాజు(నమస్తే తెలంగాణ), కోశాధికారి ఆంజనేయులు (నవ తెలంగాణ), సంయుక్త కార్యదర్శి కొంపల్లి సతీష్ (ఎస్టీవీ), బూమాడి శ్రీధర్ రెడ్డి (నమస్తే తెలంగాణ రూరల్), ప్రచార కార్యదర్శి జాప నాగరాజు (చురుకలు), లీగల్ అడ్వైజర్ మాతంగి రవి (దిశ), కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్ (టీ న్యూస్), విష్ణు (ఆంధ్రప్రభ), విజయ్ కుమార్ (మన తెలంగాణ), రాజిరెడ్డి (99టీవీ), మండలంలోని కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609